# రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

మొదటి పాఠము

## పాత నిబంధనను ఎందుకు అధ్యయనము చేయవలెను?

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
మన నుండి దూరం ........ 2
కారణాలు ........ 3
అవయవ సంబంధమైన ప్రేరణ ........ 3
దైవికమైన సానుకూలత ........ 5
రకములు ........ 6
దేవశాస్త్ర సంబంధమైన ........ 7
సంస్కృతి సంబంధమైన ........ 8
వ్యక్తిగతమైన ........ 9
మనకు గల పొందిక ........ 11
యేసు బోధలు ........ 11
వ్యతిరేకార్థకమైన వ్యాఖ్యలు ........ 12
నిర్మాణాత్మకమైన ధృవీకరణములు ........ 17
పౌలు బోధలు ........ 19
వ్యతిరేకార్థకమైన వ్యాఖ్యలు ........ 19
నిర్మాణాత్మకమైన ధృవీకరణములు ........ 21
మనకు అన్వయము ........ 22
సవాలు ........ 23
సంబంధములు ........ 25
అదే దేవుడు ........ 26
అదే లోకము ........ 29
అదే విధమైన ప్రజలు ........ 31
పరిణామములు ........ 33
యుగముల సంబంధమైన ........ 34
సంస్కృతి సంబంధమైన ........ 36
వ్యక్తిగతమైన ........ 36
ముగింపు ........ 37



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

మొదటి పాఠము

పాత నిబంధనను ఎందుకు అధ్యయనము చేయవలెను?

## ఉపోద్ఘాతము

"ఒకరు పాత నిబంధనను ఎందుకు అధ్యయనం చేయవలెను?" అని మనము సాంప్రదాయికమైన యూదుల లేక క్రైస్తవ నేపథ్యములులేని ప్రజలను ప్రశ్నించినప్పుడు, వారి జవాబులు బహుశా రెండు ప్రాథమికమైన విధాలుగా ఉండవచ్చు. ఎక్కువ నిశ్చయాత్మకమైన జవాబు ఈ విధంగా ఉండవచ్చు, "పాత నిబంధన ఒక ప్రాచీన పుస్తకమే, కాని ఈ రోజులలో మనకు మేలుకరమైయున్న ఇంకా కొన్ని విషయాలు అందులో ఉన్నవి గనుక మనము దానిని అధ్యయనము చేయవలెను." మరియు ఎక్కువ వ్యతిరేకార్థమైన జవాబు ఈ విధంగా ఉండవచ్చు, "వాస్తవానికి పాత నిబంధన, దానిని చదువడము వలన ప్రయోజనమేమియు లేనంతగా ప్రాచీనమైనది మరియు పొంతనలేనిదైయున్నది. "

ఇది ఇలా ఉండగా, పాత నిబంధనను గూర్చి ఇలాంటి దృక్పథాలను ఇతరులు వ్యక్తము చేయడాన్ని నమ్మకమైన క్రైస్తవులు విన్నప్పుడు, స్వాభావికంగా మనము దిగులుతో కుంగిపోతాము. క్రీస్తు అనుచరులముగా, పాత నిబంధన దేవుని వాక్యమై యున్నదని మనము నమ్ముతున్నాము; అది దేవుడు ప్రేరేపించిన పవిత్ర లేఖనమైయున్నది. కాబట్టి, బైబిలును గూర్చి ఎవరైనాగాని అలా ఎలా మాట్లాడగలరు? అని మనము సులభంగా ఆశ్చర్యపడుతుంటాము. అయితే ఈ మాటలు మొదటిసారి విన్నప్పుడు ఆశ్చర్యమనిపించవచ్చు, కాని "ఒకరు పాత నిబంధనను ఎందుకు అధ్యయనము చేయాలి?" అని మనము క్రైస్తవులను ప్రశ్నించినప్పుడు కూడా, మనలో చాలా మందిమి అవిశ్వాసుల వలెనే మాట్లాడుతాము. "ఈ రోజులలో మనకు మేలుకరమైయున్న ఇంకా కొన్ని విషయాలు అందులో ఉన్నవి గనుక మనము దానిని అధ్యయనము చేయవలెను" అని మనము ఆశాజనకమైన దృక్పథంతో చెప్పవచ్చు, మరియు మహా అయితే, "అది సరే కాని, నిజం చెప్పాలంటే, పాత నిబంధన, దానిని చదువడము వలన ప్రయోజనమేమియు లేనంతగా ప్రాచీనమైనది మరియు పొంతనలేనిదై యున్నది" అని కొందరు క్రైస్తవులు కూడా చెప్పవచ్చు.

ఈ పాఠము పాత నిబంధన అంతటిని అవలోకనము చేయు పాఠముల వరుస క్రమములో మొదటిది. ఈ పాఠముల వరుస క్రమమునకు మేము రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము అనే శీర్షికలను పెట్టాము. ఈ పాఠముల వరుస క్రమముల శీర్షిక సూచిస్తున్నట్టు, ఈ పాఠములలో మనము పాత నిబంధనకు సంబంధించిన మూడు కీలకమైన కోణాలపై మన దృష్టిని కేంద్రీకరిస్తాము. పాత నిబంధన, దేవుని రాజ్యమును గూర్చిన ప్రధానాంశమంతటిని కలుపుకొని ఒకటిగా చేయబడిన ఒక గ్రంథమైయున్నదనియు, ఈ రాజ్యము దేవుడు తన ప్రజలతో చేసిన నిబంధనల ద్వారా చారిత్రాత్మకంగా పరిపాలింపబడినదై యుండినదనియు, పాత నిబంధన ప్రామాణిక గ్రంథము ద్వారా ఈ నిబంధనలు దేవుని ప్రజల నిర్దిష్టమైన అవసరతలకు, ప్రత్యేకమైన కాలములలోను స్థలములలోను అన్వయింపబడినవనియు మనము నేర్చుకుంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ పాఠమునకు మేము, "పాత నిబంధన ఎందుకు అధ్యయనము చేయవలెను?" అనే శీర్షికనిచ్చాము. మనము రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథం గూర్చి నేరుగా నేర్చుకొనక ముందు, ఈ మొదటి పాఠమంతటిలో — పాత నిబంధన యొక్క ప్రాముఖ్యత మరియు దాని పొందిక — అనే ప్రాథమికమైన విషయంపై మన దృష్టిని కేంద్రీకరించుదాము. పాత నిబంధన బహు జాగ్రత్తగా అధ్యయనం చేయడానికి యోగ్యమైనదనే విషయాన్ని అనేక మంది సదుద్దేశంగల క్రైస్తవులు సామాన్యంగా నమ్మరనేది వాస్తవమైయున్నది.

పాత నిబంధనను గూర్చి నేర్చుకొనుట ఎందుకు ముఖ్యమైయున్నదో తెలియజెప్పు మూడు కారణాలను గూర్చి మనము ఈ పాఠంలో నేర్చుకుంటాము. మొదటిదిగా, పాత నిబంధనను మన నుంచి దూరంచేస్తున్న ఎడము మనము పాత నిబంధనను అధ్యయనము చేయడానికి కష్టం కలిగిస్తుందనే విషయాన్ని మనము చూస్తాము. రెండవదిగా, పాత నిబంధన నేడు సహితం కలిగియుండాలని మనము ఆశించు పొందిక యొక్క ఆచూకీని తెలుసుకుంటాము. మరియు మూడవదిగా, పాత నిబంధనను ఆధునిక లోకంలోని మన సొంత జీవితాలకు అన్వయించునట్లు మనము నేర్చుకొనుటకు సహాయపడు కొన్ని మార్గాలను మనము అన్వేషిస్తాము. పాత నిబంధన మనకు ఎంతో దూరంగా ఉన్నట్టు తరచుగా అనిపిస్తుంది అనే వాస్తవాన్ని తెలుసుకొనడంతో మన పాఠమును మొదలుపెట్టుదాము.

## మన నుండి దూరం

అనేక మంది విద్యార్థులు పాత నిబంధనను అధ్యయనము చేయుచుండు సందర్భములో ఇదే విధమైన, దాదాపు ముందుగానే ఊహించి చెప్పుకొనగల ప్రక్రియ గుండా వెళ్తుంటారని నేను గడచిన సంవత్సరములలో కనుగొన్నాను. బాల్యంలో, లేదా మనము యేసు క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించిన మొదటిసారి, పాత నిబంధన ఏ విధంగాను పొరపాటుపడకుండా ప్రేరేపింపబడిన దేవుని వాక్యమైయున్నదని మనకు తెలియజేయబడుతుంది, మరియు దీని దృష్ట్యా, పాత నిబంధనలో క్రైస్తవ జీవితానికి సులభంగా అన్వయింపబడగల ఉపదేశములు మాత్రమే ఉన్నాయని మనలో అనేకులము మన తుది అభిప్రాయాన్ని వెలిబుచ్చుతాము. ఆ తరువాత, దేవుని పరిశుద్ధత, ఇశ్రాయేలు నిరీక్షణలు మొదలుగు పెద్ద పెద్ద అంశాలు, లేదా "దొంగతనము చేయవద్దు" లేక "నరహత్య చేయవద్దు" వంటి ఆజ్ఞలను గూర్చి మనము మాటలాడు వరకు, మనము మనకు సుపరిచితమైన హద్దులలోనే ఉన్నామనిపిస్తుంది. కాని మనము పాత నిబంధనను మరి ఎక్కువ తీవ్రంగా అధ్యయనము చేయుట మొదలుపెట్టినప్పుడు ఏదో ఒక వింతైన విషయం సంభవిస్తుంది. మనము దానిని మరి ఎక్కువ లోతుగా పరిశోధించినప్పుడు, పాత నిబంధనలోని అనేక భాగాలు మనకు ఏమాత్రమును పరిచయములేని విషయాలను మనముందుంచుతున్నవనే విషయం బయటపడుతుంది. వాస్తవంగా చెప్పుకుంటే, మనము పాత నిబంధనను ఎంత ఎక్కువగా చదువుతుంటామో, అది మనకు సుపరిచితమైనదని అనుకొనడానికి అంత ఎక్కువ కష్టమవుతుంది; మనలో అనేకులకు అది ఏదో ఒక వింతైన మరియు దూరంగా ఉన్న దేశమన్నట్టుంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాత నిబంధన తరచుగా ఎంతో దూరంగా ఉన్నట్టు ఎందుకు అనిపిస్తుందా అని మనము అన్వేషించినప్పుడు, రెండు విషయాలపై మనము దృష్టిని ఉంచుటకు అది సహాయపడుతుంది: మొదటిది, ఈ దూరమునకు మరియు పాత నిబంధన ఇంత అన్యమైనదిగా ఉన్నట్టు అనిపించుటకు గల కారణములు; మరియు రెండవది, మనమెదుర్కొను పలు విధములైన దూరములు, అన్యమైనవైయున్నట్టు మనము పాత నిబంధనలో కనుగొన్న వస్తువుల వివిధ రకములు.

మనకును పాత నిబంధనకును మధ్య చాలా దూరమున్నట్టు మనము తరచుగా అనుకొనుటకుగల కొన్ని ముఖ్య కారణాలను మొదట చూద్దాము.

## కారణాలు

ఆధునిక ప్రజలకు పాత నిబంధన అన్యమైనదని అవిశ్వాసులు సాధికరంతో చెప్పుకోడానికి వారికి ఎన్నో రకాల కారణాలున్నాయి. వారి కొన్ని లెక్కింపులు న్యాయసమ్మతమైనవే, వాటికి వాస్తవాలు తోడ్పడుతున్నాయి, కాని వారి అనేక దృష్టికోణాలు కేవలము వారి అపనమ్మికల పరిణామములైయున్నవి. అవిశ్వాసులలో రక్షణార్థమైన విశ్వాసముండదు, గనుక పాత నిబంధన ఎంతో వింతైన విషయంగా ఉన్నదని వారి అతిశయోక్తులు పలుకడానికి అది కారణమవుతుంది. ఒకరు దేవునియందు విశ్వాసముంచనప్పుడు, సహజంగానే ఎక్కువగా దేవుని గూర్చి తెలియజెప్పు పుస్తకము నిశ్చయంగా చాలా వింతైన విషయమవుతుంది. మరియు ఒకరు క్రీస్తునందు విశ్వాసముంచనప్పుడు, క్రీస్తు కొరకు దేవుని ప్రజలను సిద్ధపరచిన పుస్తకం కూడా బొత్తిగా పరాయిదైనట్టు కనబడుతుంది. కాబట్టి, పాత నిబంధనకును ఆధునిక జీవితానికిని పెద్ద అగాధమంతటి దూరమున్నట్టు కనబడుతుందని అవిశ్వాసులు చెబుతుంటే మనము వినడం, మనలను ఏమాత్రమును అబ్బురపరచనవరసం లేదు.

అయితే విశ్వాసుల మాటేమిటి? మనము లేఖనముల దేవుని నమ్ముతున్నాము. క్రీస్తును అనుసరిస్తున్నాము. అలాంటప్పుడు, మనకును పాత నిబంధనకును ఎంతో దూరమున్నట్టు మనమెందుకు అనుకుంటాము? మనము పాత నిబంధనను ఒక విదేశంగా చూడడానికి ఎక్కువగా కనీసం రెండు లక్షణాలైనా కారణమవుతుంటాయి. ఒక ప్రక్క దేవుడు మానవాళికి పాత నిబంధనను శరీరావయవ సంబంధమైన ప్రేరణ అని పిలువబడిన ప్రక్రియ ద్వారా అనుగ్రహించాడు. మరొక ప్రక్క పాత నిబంధన దాని ఉద్దేశమును దైవికమైన అనుకూలమని పిలువబడే ప్రక్రియ ద్వారా నెరవేర్చునట్లు దేవుడు దానిని రూపొందించాడు. ఈ రెండు లక్షణాలు, అవయవ సంబంధమైన ప్రేరణ మరియు దైవికమైన అనుకూలము, మనము అనుభవించు ఎక్కువ దూరమును కలుగజేయుచున్నవి. మొదట మనము అవయవ సంబంధమైన ప్రేరణను గూర్చి తెలుసుకుందాము.

### అవయవ సంబంధమైన ప్రేరణ

లేఖనముల యొక్క దైవికమైన ప్రేరణను గూర్చిన చారిత్రికమైన సార్వత్రీకరణ క్రైస్తవ దృష్టికోణాన్ని మనము తరచుగా "అవయవ సంబంధమైన ప్రేరణ" అని పిలుస్తుంటాము. పరిశుద్ధ బైబిలును రచించుటకు పరిశుద్ధాత్మ దేవుడు వ్యక్తులను, ఆది మానవ రచయితల అనుభవాలను మరియు తాత్పర్యములను వినియోగించుకున్నాడని సూచించడానికి మనము ఈ పదజాలమును ప్రయోగిస్తుంటాము. అనగా, పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యేక మార్గదర్శకత్వము ప్రకారం, ఏమేమి రచించాలో

మానవ గ్రంథకర్తలు తామే నిర్ధారించారని చెప్పుకొనవచ్చు. దేవుడు మానవ రచయితలను సమాచార స్రవంతులనుగా వాడుకొనినందున యాంత్రికమైన ప్రేరణ వలన బైబిలు కలుగలేదు సరికదా, బైబిలు సంబంధమైన రచయితలు మతపరముగా గంభీరమైనవైయుండు విషయాలను చెప్పుటకు దేవుడు కేవలము వారిని ప్రోత్సాహపరచినట్టు, అందమైన అనుభూతులను కలుగజేయుచుండిన భావనాత్మకమైన ప్రేరణ వలన కూడా బైబిలు కలుగలేదు. అలా కాకుండా, దేవుడు సూక్ష్మాతి సూక్ష్మమైన విషయాలను అతిశ్రద్ధగా పరిశీలిస్తూ, లేఖనములు ఎవ్విధమైన తప్పులైనను లేనివైయుండునట్లును, యుక్తముగా 'ఇది దేవుని వాక్యమైయున్నది' అని పిలువబడునట్లును లేఖనములలోని విషయాలను తన ఆధీనంలో ఉంచుకున్నాడు. అయితే అవి మానవ రచయితల వ్యక్తిగతమైన వ్యక్తిత్వములు మరియు ఉద్దేశములపై ఆధారపడి వాటిని ప్రతిబింబించిన ఒక ప్రక్రియ ద్వారా ఆయన దీనిని నిర్వహించాడు.

పౌలు వ్రాసిన పత్రికలను గూర్చి పేతురు, 2 పేతురు 3:15-16 వచనాలలో మాట్లాడిన విధము ఎలా ఉన్నదో ఒకసారి ఆలోచించండి. అక్కడ ఈ క్రింది మాటలను మనము చదువుతాము:

> మరియు మన ప్రభువుయొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి. ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:15-16).

ఈ వచనాలలో, పౌలు వ్రాసిన పత్రికలు దేవుడు అతనికి అనుగ్రహించిన జ్ఞానము చొప్పుననే వ్రాయబడినవనే విషయాన్ని అపొస్తలుడైన పేతురు రూఢిపరుస్తున్నాడు. అనగా, అవి కేవలము మానవ రచనలై యుండకూడదు, కాని దేవుని వలన కలిగిన రచనలై యుండునట్లు పౌలు వ్రాసిన పత్రికలను దేవుని ఆత్మ ప్రేరేపించాడని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. అట్లయినను, పౌలు యొక్క వ్యక్తిత్వము ఈ పత్రికల ద్వారానే కలిగినదనే విషయాన్ని పేతురు కూడా రూఢిపరచాడు. ఆయన ఎలా వ్రాశాడో గమనించండి: "పౌలు కూడా తనకు దేవుని చేత అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు." ఈ లేఖనములు ఇంకను పౌలు పత్రికలైయుండెను. అలాగైతే, పేతురు యొక్క దృష్టి కోణం ప్రకారం అపొస్తలుడైన పౌలు వ్రాసిన పత్రికలు దేవుడు మరియు మానవ రచయిత కలిసియుండిన ప్రక్రియ వలన కలినవనే విషయాన్ని మనము చూడవచ్చు.

పాత నిబంధనను గూర్చి కూడా ఇదే దృక్పథము సరైనదైయున్నది. అందుచేత పాత నిబంధన నియమము దేవుని ధర్మశాస్త్రము అని మాత్రమేగాక, మోషే ధర్మశాస్త్రమని కూడా పిలువబడుతుంది. ఈ ధర్మశాస్త్రము దేవుని నుండి, మోషే ద్వారా అనుగ్రహించబడెను. అనేక కీర్తనలు దావీదు కీర్తనలని పిలువబడుటకు కూడా ఇదే కారణమైయున్నది. పాత నిబంధన యొక్క గ్రంథకర్త దేవుడే, అయినప్పటికిని ఈ పుస్తకములు వ్రాయబడుటకు ఆయన పరిశుద్ధులైనవారిని నియమించుకున్నాడు, గనుక వారు తమ వ్యక్తిత్వములు, తాత్పర్యములు, మరియు పరిస్థితులు ప్రతిబింబింపబడుచున్న రీతిలో రచించారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దీనిని గూర్చి మనము ఆలోచించినప్పుడు, మానవులైనవారి గ్రంథకర్తృత్వము మనలను పాత నిబంధన నుంచి దూరంగా చేస్తున్నదని ఎంచడం ఏమంత కష్టమైన విషయం కాదు. పాత నిబంధన రచయితలందరును ప్రాచీన ప్రజలైయుండిరి. వారందరు ప్రాచీన పశ్చిమ ఆసియాలో నివసించారు, గనుక వారు ఆ రోజులలో నివసించిన ప్రజల వలెనే ఆలోచించారు మరియు రచించారు. దాదాపు ఇదే విధంగా, వారు క్రీస్తు రాక మునుపే రచించినందు వలన, పాత నిబంధన రచయితలు క్రైస్తవ దేవశాస్త్రమును, నేడున్నట్టు, సంపూర్తిగా అభివృద్ధిచేయలేదు. తత్ఫలితంగా, నీవు నేను పాత నిబంధనను అధ్యయనం చేసేప్పుడు, పాత నిబంధన కాలం నాటి ప్రపంచం నేటి ఆధునిక ప్రపంచానికి బొత్తిగా భిన్నంగా ఉన్నదని అతి వేగంగా గమనిస్తాము. ఈ కారణాన్నిబట్టి పాత నిబంధన పరాయిదైయున్నట్టు మరియు అపరిచితమైనదై యున్నట్టు తరచుగా అనిపిస్తుంది.

బైబిలు సంబంధమైన రచయితల యొక్క మానవ సంబంధమైన ప్రేరేపణ వలన కలిగిన కష్టములతోపాటు, దైవికమైన సానుకూలత కూడా మనలను పాత నిబంధనకు దూరంగా ఉంచుతున్నదనే విషయాన్ని మనము గుర్తించాలి.

## దైవికమైన సానుకూలత

"సానుకూలత" అనేది దేవుడు తననుతాను మానవాళికి బయలుపరచుకొను ప్రతిసారి, ఆయన మనకు అగుపిస్తాడు మరియు మనతో పరిమితమైన పదాలతో మాటలాడతాడనే వాస్తవమును వర్ణించడానికి దేవశాస్త్ర పండితులు ప్రయోగించు పదమైయున్నది. ఎట్టకేలకు దేవుడు తెలిసికొన శక్యముకానివాడై యున్నాడు గనుక, ఆయన తాననుతాను బయలుపరచుకొనునప్పుడెల్లా, మహోన్నతమైన తన స్థానము నుండి దిగివచ్చి, స్థాయి నుండి తననుతాను తగ్గించుకొని "చిన్నబిడ్డ మాటలాడినట్టు" మనతో మాటలాడును. లేదంటే, దేవుడు చెప్పేది ఏదీ కూడా మనకు అర్థంకాదు. యెషయా 55:8-9 వచనాలలో ఈ క్రింది విధంగా వ్రాయబడియున్నట్టు మనము జ్ఞాపకం చేసికొనవచ్చు.

> నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి (యెషయా 55:8-9).

దేవుడు ఎంతో సర్వాతిశయమైనవాడై — మన పరిమితులను ఎంతో అనంతముగా అధిగమించినవాడై — యున్నాడు గనుక ఆయన ఎప్పుడైనాగాని చూపించిన ప్రతి ప్రత్యక్షత మానవుల సామర్థ్యములకు సరిపడు విధంగా సానుకూలపరచబడింది, అప్పుడే మనలో కనీసం కొద్దిమందిమైనా ఆయన బయలుపరచిన విషయాలను గ్రహించి వాటిని అనుసరించవచ్చు.

గనుక, పాత నిబంధనలో దేవుడు తననుతాను మానవాళికి సామాన్యంగా సానుకూలపరచుకొనలేదని తెలుసుకొనడం ముఖ్యం. మితమైన మానవులు సహితం అర్థం చేసుకొను విధములలో ఆయన మానవ భాషలో మాటలాడాడు. అయితే, ప్రాచీన పశ్చిమ ఆసియాలో నివసించుచుండిన యూదులు ఎదుర్కొనిన నిర్దిష్టమైన చారిత్రక పరిస్థితుల కొరకు కూడా ఆయన పాత నిబంధనను రూపొందించాడు. మొట్టమొదటిగా, ప్రాచీన ఇశ్రాయేలీయుల చేత లేఖనములు సులభంగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అర్థమయ్యేటట్టు ఆయన వాటిని రూపొందించాడు. పాత నిబంధన యొక్క తొలి శ్రోతలు ప్రాచీన యూదులై యుండినందు వలన, దేవుడు పాత నిబంధనను ప్రాచీన హెబ్రీ మరియు అరమాయిక్ భాషలలో వ్రాయించాడు. దేవుడు పది ఆజ్ఞలను రాతి పలకల మీద రాయించి ఇచ్చాడు ఎందుకనగా ముఖ్యమైన దస్తావేజులు వ్రాయబడిన విధానమునకు ఇదొక అంతర్జాతీయ ప్రమాణమైయుండినది. మరియు, పాత నిబంధనలోని వృత్తాంతము, కావ్యము, జ్ఞాన సాహిత్యము, మరియు శాసనము యొక్క సాహిత్య సంబంధమైన బాణీలు ఆనాటి దేవుని ప్రజలు వారికి తెలియజెప్పబడిన విషయాలను అర్థం చేసుకొనగలుగునట్లు ప్రాచీన పశ్చిమ ఆసియా ప్రదేశాల బాణీలను అనుసరించాయి. ఈ కారణాన్ని బట్టి, నీవు నేను పాత నిబంధనను అధ్యయనం చేయునప్పుడు, అది మన నుండి చాలా వరకు భిన్నంగా ఉండిన ప్రజలకు వ్రాయబడింది అనే వాస్తవం మనకు ఎప్పుడూ ఎదురవుతూనే ఉంటుంది. అది ముఖ్యముగా ప్రాచీన ఇశ్రాయేలు ప్రజల సమర్థతలు మరియు అవసరములను అనుసరిస్తూ వ్రాయబడింది.

కాబట్టి, పాత నిబంధన లేఖనములు అవయవ సంబంధంగా ప్రేరేపింపబడి దాని గ్రహీతలై యుండిన ఆది ఇశ్రాయేలీయులకు అనుకూలపరచబడినందు వలన పాత నిబంధన లేఖనములు మనకు చాలా సార్లు మనము పరదేశ హద్దులలో ఉన్నామేమో అన్నట్టు కనిపిస్తాయని చెప్పవచ్చు. పాత నిబంధన రచయితలు మరియు ప్రేక్షకులు నేడున్నట్టుగాక చాలా వ్యత్యాసముగా ఉండిన ప్రాచీన కాలములలో నివసించారు. ఈ కారణాన్ని బట్టి, మనము చాలా సార్లు మనకు మరియు పాత నిబంధనకు మధ్య పెద్ద దూరం ఉన్నట్టు అనుకుంటాము.

పాత నిబంధన మనకు ఎంతో దూరముగా ఉన్నట్టు అనిపించుటకుగల కారణములు తెలుసుకున్నాము, గనుక ఇక రెండవ అంశానికి వెళ్దాము: మనకు మరియు పాత నిబంధనకు మధ్య ఉన్నట్టు మనము అనుకొను దూరముల రకములు. మన దృష్టికి వింతైనవిగా కనబడుతున్న, ఎటువంటి రకములైన విషయాలను మనము పాత నిబంధనలో ఎదుర్కొంటున్నాము?

## రకములు

పాత నిబంధన మనకు పరాయిదైయున్నట్టు కనిపించు విధానములన్నిటిని మనము పట్టింపుగా ఎంచనవసరంలేదని, వేరుగా చెప్పనక్కర్లేదు, కాని మనకును పాత నిబంధనకును మధ్య నున్న దూరమునకు సంబంధించిన మూడు ప్రాథమిక రకాలను గూర్చి ఆలోచన చేయడం మన అధ్యయన ఉద్దేశములను నెరవేరుస్తుంది: మొదటిది, దేవశాస్త్ర సంబంధమైన దూరం — క్రొత్త నిబంధన క్రైస్తవులముగా మనము నమ్ముతున్న దానికిని, పాత నిబంధనలో తెలియజేయబడిన దేవశాస్త్ర సంబంధమైన దృష్టికోణములకును మధ్యనున్న వ్యత్యాసములు; రెండవది, సాంస్కృతిక దూరం — ఈనాటి మన ఆధునిక సంస్కృతులకును, మనకు పాత నిబంధనలో కనిపించు, ప్రత్యేకతను చూపించు విధంగా నున్న ప్రాచీన పశ్చిమ ఆసియా ప్రాంతములోని సాంస్కృతిక దృక్పథములకును మధ్య నున్న వ్యత్యాసములు. మరియు మూడవది, వ్యక్తిగత దూరం — మానవులముగా, మరియు పాత నిబంధనతో సంబంధం గలవారిగా, నీకును నాకును మధ్య నున్న వ్యత్యాసములు.

దేవశాస్త్ర సంబంధమైన, సంస్కృతి సంబంధమైన మరియు వ్యక్తిగతమైన జీవిత కోణములు ఒక దాని నుండి మరొకటి బొత్తిగా వేరుచేయబడనేరవనియు, అవి బహు గాఢముగా పెనవేసుకొనియున్నవి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గనుక లెక్కలేనన్ని విధాలుగా ఒకదానిపై మరొకటి ప్రభావం చూపుననియు మనమందరము తెలుసుకొనవలసియున్నది. ఇది ఈనాడు మనము జీవిస్తున్న రోజులలో ఎంత వాస్తవమైయున్నదో, పాత నిబంధన రోజులలో కూడా ఇది అంతే వాస్తవమైయుండినది. కాబట్టి, ఈ విషయాలను ఈ మూడు ప్రత్యేకమైన రకాలలో గల దూరం దృష్ట్యా పరిశీలించడం కొంత మేరకు కృత్రిమమైనదే అవుతుంది. అట్లయినప్పటికిని, పైన పేర్కొన్న విషయాలను ఒక్కొక్క దానిని వేర్వేరుగా పరిశీలించడం మనకు సహాయకరంగా ఉంటుంది.

అలాగైతే, మొదట, మనము పాత నిబంధనను అధ్యయనము చేయునప్పుడు ఎదుర్కొను దేవశాస్త్ర సంబంధమైన దూరమును చూద్దాము, రండి.

## దేవశాస్త్ర సంబంధమైన

పాత నిబంధన దేవశాస్త్రమునకును, క్రొత్త నిబంధన క్రైస్తవ దేవశాస్త్రమునకు మధ్య మనము అనుభవించే వెలితి, పాత నిబంధనను అధ్యయనము చేయునప్పుడు ఎదురయ్యే అత్యంత స్పష్టమైన అడ్డంకులలో ఒకటి. దేవశాస్త్ర సంబంధమైన దూరమును గూర్చి మనము చెప్పుకొనునప్పుడు, మనము ప్రాథమికంగా పాత నిబంధన రచయితలకుండిన ప్రత్యక్షీకరణమునకును, క్రైస్తవులకున్న సంపూర్ణమైన ప్రత్యక్షీకరణమునకును మధ్య గల చరిత్ర సంబంధమైన తేడాను గూర్చి ఆలోచిస్తుంటాము. దేవుడు మరియు మనకు ఆయనతో గల సంబంధమును గూర్చి పాత నిబంధన అనేక విషయాలను ఉపదేశిస్తుందనియు, అవే విషయాలను గూర్చి క్రొత్త నిబంధన నేర్పించు వివరాలు, కనీసం మొదటిసారి చూచినప్పుడు, ఇందుకు చాలా భిన్నంగా ఉన్నాయనే వాస్తవము మన మనస్సులలో ఉన్నది. దేవశాస్త్ర సంబంధమైన దృష్టికోణముల విషయంలో, క్రొత్త నిబంధన తెలియజేయువాటితో పొసగనట్టు కనిపించు విషయాలను పాత నిబంధన తెలియజేయుచున్నదని పాత నిబంధనను చదివే ప్రతి క్రైస్తవుడు ఏదో ఒక సందర్భములో తెలుసుకుంటాడు.

దేవశాస్త్ర సంబంధమైన వ్యత్యాసములకు సంబంధించిన కొన్ని ఉదాహరణములను గూర్చి ఆలోచించండి. ఉదాహరణకు, అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బల్యర్పణ గావించవలసిందని దేవుడు అతనిని పిలిచాడు. కాని, నేను నా కుమారుని బల్యర్పణ గావించవలసిందని దేవుడు నాకు పిలుపునిస్తున్నాడని ఈ రోజులలో ఎవరైనా చెప్పినట్లయితే, వారిని గూర్చి మనమేమనుకుంటాము? వాస్తవానికి, ఇటువంటి దేవశాస్త్ర సంబంధమైన సాధికార ఆపేక్షను తీవ్రంగా తీసుకోవాలనైనా మనము మొదలుపెట్టము. మోషే దినములలో, నమ్మకమైన ఆయన ప్రజలు వారి రక్షణను వెదుకుచు, ఐగుప్తు దేశంలో వాగ్దానము చేయబడిన దేశానికి కదంతొక్కుతూ వెళ్లవలెనని దేవుడు ఆశించాడు. కాని, ఒక క్రైస్తవుల గుంపు వారి రక్షణను వెదకుచు కదంతొక్కుతూ ఈనాడు అరణ్యము గుండా వెళ్లుచున్నట్లు మనము కనుగొన్నట్లయితే, అదొక వింతైన విషయమని నిజముగా అనుకుంటాము. నాజీరు సంబంధమైన ప్రతిజ్ఞ ద్వారా తమ్మును తాము దేవునికి అంకితము చేసుకొనుచుండిన పురుషులు తమ తలవెంట్రుకలను కత్తిరించుకొన కూడదనే విషయమును గూర్చి కూడా మనము పాత నిబంధనలో చదువుతాము. కాని ఇటువంటి ప్రతిజ్ఞలతో దేవుడు సంతోషించాడనేది నిశ్చయంగా మనకు వింతైన విషయంగా కనిపిస్తుంది. లేక, పాత నిబంధనలో, మరణమగునంతటి బాధలో ఉన్నప్పటికిని, ఆయన ప్రజలు దేవాలయములో మాత్రమే ఆరాధించాలనే ఒక నియమమును నియమించాడనే వాస్తవమును

గూర్చి ఒకసారి ఆలోచించండి. కాని ఈనాడు, విశ్వాసులు దేవునిని యుక్తముగా ఎక్కడైనా ఆరాధించవచ్చు, ఎప్పుడైనా ఆరాధించవచ్చునని మనము బలంగా నమ్ముతాము. ఆనాడు, ఆయన ప్రజలు వారి పాపముల ప్రాయశ్చిత్తార్థమై జంతువులను బలిగా అర్పించవలెనని కోరాడు. ఈనాడు, ఇటువంటి సంస్కార విధులు జంతువుల యెడల చూపింపబడు క్రూరత్వముగాను, యేసు క్రీస్తు యొక్క బల్యర్పణ అవమానపరచబడుచున్నట్టుగాను ఎంచబడును. పాత నిబంధనలో, కనానీయుల పట్టణాలు, స్త్రీలు పురుషులు మరియు పిల్లలతోసహా, మొత్తానికే నాశనము చేయబడవలెనని ఆజ్ఞాపించాడు. కాని, ఆధునిక యుద్ధాలలో ఇటువంటి విషయాలు జరగడం దేవుని చేత ఆమోదింపబడుటను మనము ఊహించుకోజాలము.

కాబట్టి, ఇవన్నీ క్రొత్త నిబంధనకు పూర్తిగా భిన్నమైనట్టు అగుపిస్తుండగా, దేవుడు ఇటువంటి పనులు చేశాడని మనము నమ్మవలెనని పాత నిబంధన మనకు ఇచ్చుచున్న పిలుపునుబట్టి మనము కొంత మేరకు దిగ్భ్రాంతి చెందడం లేదా? దేవశాస్త్రమునకు సంబంధించిన ఇటువంటి వ్యత్యాసములను గూర్చి ఇంకా ఎన్నైనా చెప్పుకోవచ్చు. ఇంకా మనము ఏమి చెప్పుకున్నా లేదా ఎన్ని చెప్పుకున్నా, మనకును పాత నిబంధనకును మధ్య దేవశాస్త్ర సంబంధమైన గొప్ప దూరం నిశ్చయంగా ఉన్నది అని గుర్తిస్తాము.

### సంస్కృతి సంబంధమైన

పాత నిబంధనకు మరియు క్రొత్త నిబంధనకు మధ్య ఉన్నట్టు మనము చూస్తున్న దేవశాస్త్ర సంబంధమైన దూరంతోపాటు, ప్రాచీన పశ్చిమ ఆసియా మరియు నేటి మన ఆధునిక ప్రపంచమునకు మధ్య గల సంస్కృతి సంబంధమైన తేడాలనుబట్టి పాత నిబంధన ఒక బహు దూరమున ఉన్న దేశం వలె ఉన్నట్టు కూడా కనిపిస్తుంది. మనకును పాత నిబంధనకును మధ్య గల సంస్కృతి సంబంధమైన వ్యత్యాసములను గూర్చి మనము మాట్లాడినప్పుడు, వారు జీవించిన సంస్కృతులలో స్వాభావికమై యుండిన ప్రసిద్ధ వ్యక్తులు, పాత నిబంధన యొక్క ఆది రచయితలు మరియు గ్రహీతల జీవితమును గూర్చిన కోణాలు మన మనస్సులలో ఉంటాయి. ప్రాచీన ప్రపంచంలో, అది ఇశ్రాయేలులోనైనా, కనానులోనైనా, అష్షూరులోనైనా, బబులోనులోనైనా, లేదా గతంలోని అనేక సంస్కృతులలోని జీవితమును గూర్చి మనము చదువునప్పుడెల్లా, మనకు మరియు పాత నిబంధనకు మధ్య గల వ్యత్యాసములను మనము అనుభవిస్తుంటాము. నేడు మనకున్నట్టే, పాత నిబంధనలో మనమెదుర్కొను ప్రజలకు కూడా లెక్కలేనన్ని సంస్కృతి సంబంధమైన భావనలు, విలువలు మరియు అభ్యాసములుండినవి. కాని ఆ ఆశలు, అలవాట్లు మరియు అభ్యాసములు వారు జీవించిన కాలములు మరియు స్థలములనుబట్టి మనకున్న వాటికి భిన్నమైనవై యుండినవి.

మానవ సమాజం ఎల్లకాలం మారుతూనే ఉంటుంది గనుక సంస్కృతి సంబంధమైన దూరం ఏర్పడుతుంది. సమాజపరమైన వ్యవస్థలు మారిపోతుంటాయి; పాత అలవాట్లు అనేక విధాలుగా వింతైనవవుతాయి. కేవలము రెండు వందల సంవత్సరాల నాటి నీ సొంత సంస్కృతిని నీవు సందర్శించగలవని ఊహించుకోగలవా? మనలో అనేకులకు, ఇట్టి వ్యత్యాసాలు విపరీతమైన అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఇట్టి సందర్భాలలో సర్దుబాటు చేసుకోడానికి మనము చాలా సమయం వెచ్చించాల్సి ఉంటుంది. గతించిపోయిన ఇంత తక్కువ వ్యవధిలో మన సొంత దేశాలలోనే ఏర్పడిన వ్యత్యాసములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గూర్చినది నిజమైయున్నట్లయితే, మనకును మరియు పాత నిబంధన కాలమునాటి ప్రపంచానికిని మధ్య గల వ్యత్యాసములు యింకెంత ఎక్కువగా ఉంటాయని మనము ఆశించాలి? ప్రాచీన పశ్చిమ ఆసియాకి నేటి ఆధునిక ప్రపంచానికి మధ్య ఎన్నో వ్యత్యాసములున్నాయి గనుక మనము పాత నిబంధనలో చదివే అనేక విషయాలు గమనించదగినంతగా అజ్ఞాతమైనవిగా ఉంటున్నాయి.

మనలను దాని నుండి ఎంతో దూరంగా ఉంచుతున్నాయనే అనుభూతిని కలిగించు పాత నిబంధన యొక్క సంస్కృతి సంబంధమైన కోణములను గూర్చిన కొన్ని ఉదాహరణలను చూడండి. లౌకిక స్థాయిలో, పాత నిబంధన ప్రపంచం ఎక్కువగా వ్యావసాయిక లోకమై యుండినది. పాత నిబంధన యందంతటను మనము వ్యవసాయము మరియు చేపలు పట్టుటను గూర్చి చదువుతాము, కాని నేటి ఆధునిక నగరవాసులైనవారిలో అనేకులు ప్రాచీన కాలంనాటి జీవిత విధానాలలో నెలకొని యుండిన ప్రాథమిక విధానాలను అరుదుగా అర్థం చేసుకుంటారు. పాత నిబంధనలో పెద్దలు కుదిర్చిన వివాహములను గూర్చి మనము చదువుతాము, అయితే ఆనాటి యవ్వన దంపతులు ఆనాటి వాడుకలను ఎలా భరించారా అని ఆధునిక లోకంలోని అనేకులు ఆశ్చర్యపోతుంటారు. బైబిలులోని వ్యక్తులు బహు మంది భార్యలను కలిగియుండు అలవాటును అభ్యసించారనియు, గనుక ఒక్క భార్యను కలిగియుండుటను గూర్చిన మన ఆదర్శములు సవాలు చేయబడుతున్నాయనియు మనము తెలుసుకుంటాము. పాత నిబంధనలో బానిసత్వముండినదని తెలుసుకొని ఈ వాడుకనుబట్టి కలవరపడిపోతుంటాము. వారి సంస్కృతి సామ్రాజ్యవాదమని ప్రసిద్ధిచెందిన సామాజిక వ్యవస్థ చేత పెత్తనం చెలాయింపబడిందనే విషయాన్ని కూడా మనము పాత నిబంధనలో చూస్తాము. ఏదైన ఒక పేరుగాంచిన సామ్రాజ్యములో భాగమైయుండుట, ఇశ్రాయేలు దేశంతోపాటు, దాదాపు ప్రాచీన పశ్చిమ ఆసియాలోని ప్రతి సంస్కృతి యొక్క ఆదర్శప్రాయమైన సామాజిక వ్యవస్థయై యుండినదని పరిగణింపబడింది. నేటి ఆధునిక ప్రజాస్వామ్య ఆదర్శప్రాయములను గూర్చి ప్రయోగాత్మకంగా వారికి ఏమి తెలిసియుండలేదు. పాత నిబంధన కాలమునాటి జీవనములో వీటిని మరియు ఇదే విధమైన లక్షణాలను మనము చూచినప్పుడు, వీటితో ఎలా వ్యవహరించాలో తెలియక తరచుగా మనము తికమకపడిపోతుంటాము. మన సొంత సంస్కృతికి ఎంతో భిన్నంగా ఉన్న సంస్కృతి సంబంధమైన పరిసర పరిస్థితిలో ఎంతో లోతుగా పాతుకుపోయిన బైబిలుతో మనము ఏమి చేయవలెను? మనము పాత నిబంధనను చదివినప్పుడు, ఇవి మరియు ఇంకా అనేకమైన ఇతఃర సంస్కృతి సంబంధమైన వ్యత్యాసములు కూడా మనకు మరియు పాత నిబంధనకు మధ్య భారీ దూరమున్న పరిస్థితిని మనము అనుభవించునట్లు చేస్తాయి.

## వ్యక్తిగతమైన

మనకు మరియు పాత నిబంధనకు మధ్య ఉన్న దేవశాస్త్ర సంబంధమైన మరియు సంస్కృతి సంబంధమైన దూరములతోపాటు, మూడవ దూరము కూడా ఒకటున్నది: వ్యక్తిగతమైన దూరము. వ్యక్తిగత దూరము లేక వ్యత్యాసములను గూర్చి మనము మాట్లాడునప్పుడు, పాత నిబంధన కాలములో జీవించిన ప్రజలు అనేక విధాలుగా ఆధునిక ప్రజలకు భిన్నమైనవారై యుండిరనే వాస్తవాన్ని మనము సూచిస్తున్నామని అర్థం, మరియు ఇంతేగాక, మనకును వారికిని మధ్య ఉన్న దూరములు చాలావరకు వ్యక్తిగతమైన, మానవ ఆలోచనలకు సంబంధించినవై ఉంటాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సహజంగానే, పాత నిబంధన ప్రజలు మన కంటే పూర్తిగా భిన్నమైనవారేమీ కాదు. ఈ పాఠంలో మనము అటు తరువాత చూడబోతున్నట్టు, మనము వారితో కూడా అనేక ముఖ్యమైన రీతులలో గుర్తించుకొనవచ్చు. కాని అనేకమైన ఇతర విధాలుగా చూస్తే, వారు మన కంటె చెప్పుకోదగినంతటి గణనీయమైన మనస్తత్వం కలిగియుండిరి. మరియు ఇది ఆశ్చర్యము కలిగించకూడదు. ఎంతైనా, వారి గుణగణాలైతేనేమి మరియు వారు ఇతరులతో వ్యవహరించిన తీరులైతేనేమి వారు నివసించిన దేవశాస్త్రము మరియు సంస్కృతి సంబంధమైన ప్రపంచంలో నుండి తలెత్తాయి.

ఒక ప్రక్క, పాత నిబంధనలోని అనేక మంది ప్రజలు ఈ రోజులలో మనలో ఎవరమైనా అనుభవించుచున్నటువంటివిగాక, ఆత్మ సంబంధమైన గమనార్హమైన అనుభావాలు కలిగియుండిరి, మరియు ఇది కూడా ఆలోచించదగ్గదే. వారు పరలోక దర్శనములు చూశారు మరియు దేవుని స్వరమును అక్షరాలా విన్నారు. పరలోక సంబంధమైన దూతలతో వారు అక్షరాల పోరాడారు. కాబట్టి , ఒక నిమిషమాగి మిమ్ము్మను మీరు ఈ ప్రశ్న అడగండి: ఇటువంటి ఆత్మ సంబంధమైన అనుభవాలే మీరు కలిగియుంటే మీరు ఏ విధంగా భిన్నంగా ఉంటారు? దేవుని చేత ప్రేరేపింపబడిన దర్శనములు చూచియుండినట్లయితే, ముఖాముఖీ సమావేశాలు జరిపియుండినట్లయితే, మరియు దేవదూతలతో పోరాడియుండినట్లయితే, మీరు ఎటువంటి వ్యక్తిగా యుంటారు? ఈ రోజులలో మనము ఇటువంటి అనుభవాలను అనుభవించినట్లయితే మనము పూర్తిగా మారిపోతామని నేను నమ్ముతున్నాను. దేవునితో ఇటువంటి అనుభవాలను కలిగిన పాత నిబంధన ప్రజల నుండి మనము చాలా వరకు భిన్నంగా ఉన్నామని మనము చూడగలుగునట్లు ఇది మనకు సహాయపడుతుందని తెలుసుకుంటాను.

మరొక ప్రక్క, సంస్కృతి సంబంధమైన విషయాలు మనపై చూపుతున్న ప్రభావమునుబట్టి ఈనాడు మనమెటువంటివారమై యున్నామో ఒక్క నిమిషము ఆలోచించండి. పాత నిబంధన ప్రజలు మనకు ఎంతో వింతైనవిగా ఉన్న కొన్ని సంస్కృతి సంబంధమైన పాత్రలు వహించారు. వారు రాజులై యుండిరి, రాణులై యుండిరి, వారు వ్యవసాయదారులైయుండిరి, బానిసలైయుండిరి. పాత నిబంధన ప్రజలు ప్రాచీన యుద్ధతంత్రముల వలన కలిగిన భయభీతులను, కరువులు మరియు తెగుళ్ల వలన ఏర్పడిన బెదిరింపులను సహించారు. యుద్ధ సందర్భములో భారీ కాయముగలవాని ఎదుట ఒక యవ్వనుడు నిలిచియుండుటను గూర్చి, ఒక యవ్వన స్త్రీ యుద్ధములో సైన్యానికి నాయకత్వం వహించిన విషయమును గూర్చి మనము చదువుతాము. ఐగుప్తు బానిసలు నిరాశ నిస్పృహలతో వేసిన కేకలు మనము వింటాము. మనలో చాలా తక్కువ మందిమి ఇటువంటి పరిస్థితులను ఈ రోజులలో ఎదుర్కొంటాము, తత్ఫలితంగా ప్రజలు ఇటువంటి అనుభవాలు అనుభవించునప్పుడు వారేమనుకుంటారో, ఆందోళనతో కూడిన వారి అనుభూతులు ఎలా ఉంటాయో అర్థం చేసుకొనుట మనకు కష్టమవుతుంది.

కాబట్టి, ఈ అధ్యాయాన్ని మొదలుపెట్టిన మనము పాత నిబంధన నిజముగానే మన నుండి అనేక విధాలలో ఎంతో దూరంగా ఉన్నట్టు అనిపిస్తుందని అంగీకరించుటకు సంసిద్ధులమై యుండాలి. పరిశుద్ధ బైబిలులోని ఈ భాగము నేటి ఆధునిక ప్రపంచంలో వ్రాయబడలేదు గనుక మనము మనకును పాత నిబంధనకును మధ్యనున్న దేవశాస్త్రము, సంస్కృతి, మరియు వ్యక్తిగత సంబంధమైన వ్యత్యాసములను పదే పదే ఎదుర్కొంటాము.

మనకును పాత నిబంధనకును మధ్య దూరమున్నదను మన అనుభూతులకు గల కారణములను మరియు రకములను తెలుసుకున్నాము, గనుక తరువాత అంశానికి వెళ్దాము: మన జీవితములకును పాత నిబంధనకును గల పొందిక ఏమిటి? ఇవ్విధమైన దూరమున్న పుస్తకం ఈనాడు మనకు ఏదో ప్రయోజనకరమైన పాఠములు నేర్పిస్తుందని మనమెందుకు ఆశపడాలి? అది సరే, ఈ ప్రశ్నకు అనేక సమాధానాలున్నాయి, అయితే నిస్సందేహంగా, పాత నిబంధన మన జీవితాలకు ముఖ్యమైనదై యున్నదని క్రొత్త నిబంధన మనకు బోధిస్తుంది గనుక మనకు పాత నిబంధన నేడు సహితం ముఖ్యమైనదనేది మనము ప్రదర్శించగల అత్యంత ప్రాముఖ్యమైన ప్రతిస్పందనయైయున్నది.

## మనకు గల పొందిక

విచారకరమైన విషయమేమనగా, ఎప్పుడైనాగాని క్రొత్త నిబంధనలోని ఏదైనా ఒక బోధ నేడు అపార్థం చేసికొనబడిందనంటే, అది ఇదే. పాత నిబంధన పాతబడిపోయిందనియు, గనుక మనకు దానితో గల అవసరతను క్రొత్త నిబంధన అంతమొందించినదనియు క్రొత్త నిబంధన బోధిస్తున్నదను తలంపుతో అనేక మంది క్రైస్తవులు క్రొత్త నిబంధనను చదువుతుంటారు. కాని వాస్తవానికి క్రొత్త నిబంధన అనేకులు అనుకుంటున్నదానికి వ్యతిరేకమైన విషయమును తెలియజేస్తుంది. క్రైస్తవ జీవితానికి పాత నిబంధన ఖచ్చితంగా అవశ్యకమైయున్నదని క్రొత్త నిబంధన బోధిస్తుంది, మరియు ఈ విషయాన్ని మనము తరువాత చూస్తాము. మనము పాత నిబంధనలో నుండి మార్గనిర్దేశనమును రాబట్టుకుంటే తప్ప క్రీస్తునందలి సంపూర్ణమైన జీవితం సామాన్యంగా సాధింపబడనేరదు.

పాత నిబంధన ఈనాడు సహితం మన జీవితములకు పొందికగలదై యున్నదని మనకు క్రొత్త నిబంధన అనేక విధాలుగా బోధిస్తున్నది, కాని మనము రెండు విధాలను మాత్రమే చూద్దాము. మొదటిగా, యేసు బోధలను చూద్దాము. రెండవదిగా, అపొస్తలుడైన పౌలు యొక్క బోధలను చూద్దాము. పాత నిబంధన యొక్క పొందికను గూర్చి యేసు సెలవిచ్చిన విషయములను మొదట ఆలోచించుదాము.

### యేసు బోధలు

ఈనాడు మనకుగల పాత నిబంధన ప్రాముఖ్యతను గూర్చి యేసు బోధించిన దాని విషయమైన సమతుల్య దృష్టికోణమును తెలుసుకొనడం కోసం, యేసు బోధలలోని రెండు కోణాలను క్లుప్తంగా చూద్దాము: మొదటిగా, పాత నిబంధనను గూర్చినవైయున్నట్టు అగుపించునవి, ఆయన చేసిన వ్యతిరేకార్థకమైన వ్యాఖ్యలు; రెండవదిగా, పాత నిబంధన పొందికను గూర్చి ఆయన చేసిన నిశ్చయాత్మకమైన ధృవీకరణములు. మొదటి సారి చదివినప్పుడే అవి పాత నిబంధనను గూర్చి వ్యతిరేకార్థకమైన దృష్టికోణాన్ని తెలియజేస్తున్నట్టు కనిపించే యేసు బోధలలో కొన్నిటిని మొదట చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## వ్యతిరేకార్థకమైన వ్యాఖ్యలు

యేసు పాత నిబంధన పొందికను ఒక ముగింపునకు తెచ్చాడని నమ్మే అనేక మంది క్రైస్తవులు వారి దృష్టికోణాలకు ఋజువుగా మత్తయి 5-7 అధ్యాయాలలోని కొండ మీద ప్రసంగమును ఎత్తి చూపిస్తారు. కొండ మీద ప్రసంగములో యేసు సందర్భోచితంగా అనేక నైతిక విషయాలను బోధించాడు, గనుక ఈ విషయాలను ఆధారం చేసుకొని యేసు వాస్తవానికి పాత నిబంధన బోధలను వ్యతిరేకించాడని అనేకులు అభిప్రాయపడుతుంటారు. కొన్ని సుపరిచితమైన వాక్యభాగాలను వినండి. మత్తయి 5:21-22 వచనాలలో మనము నరహత్యను గూర్చి ఈ మాటలు చదువుతాము:

> నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగాతన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును (మత్తయి 5:21-22).

మత్తయి 5:27-28లో యేసు వ్యభిచారమును గూర్చి ఇలా సెలవిచ్చాడు:

> వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును (మత్తయి 5:27-28).

మత్తయి 5:31-32లో యేసు విడాకులను గూర్చి సెలవిచ్చాడు:

> తన భార్యను విడనాడు వాడు ఆమెకు పరిత్యాగ పత్రిక యియ్యవలెనని చెప్ప బడియున్నది గదా; నేను మీతో చెప్పునదేమనగా వ్యభిచార కారణమునుబట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు; విడనాడబడినదానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు (మత్తయి 5:31-32).

మత్తయి 5:33-34లో ఒట్టుపెట్టుకొనుటను గూర్చి యేసు సంబోధించినప్పుడు కూడా అదే ధోరణిని అవలంబిస్తున్నట్టు చూస్తాము:

> మరియు నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువునకు చెల్లింపవలెనని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు (మత్తయి 5:33-34).

మత్తయి 5:38-39లో యేసు పగతీర్చుకొనుటను గూర్చి కూడా మాట్లాడాడు:

> కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము (మత్తయి 5:38-39).

ఇక చివరిగా, శత్రువుల యెడల చూపించవలసిన ప్రేమను గూర్చి యేసు మత్తయి 5:43-44లో ఇలా సెలవిస్తున్నాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా; నేను మీతో చెప్పునదేమనగా, . . . మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి (మత్తయి 5:43-44).

గనుక యేసు దేవుని సర్వశ్రేష్టమైన ప్రత్యక్షతయై యున్నాడనియు, ఆయన బోధలు పాత నిబంధన బోధల కంటే ఎంతో ఎక్కువ సంపూర్ణమైనవనియు క్రీస్తు అనుచరులందరు అంగీకరించాలి. యేసు బోధలు హృదయములోనికి చొచ్చుకొనిపోయి పాత నిబంధన ఎన్నడును చేరుకొనని విధాలుగా సుదూర దిగంతముల వరకు విస్తరించాయి. కాని దురదృష్టవశాత్తు, నరహత్య, వ్యభిచారము, విడాకులు, ఒట్టుపెట్టుకొనుట, పగతీర్చుకొనుట మరియు శత్రువులను ప్రేమించుటను గూర్చిన యేసు దృష్టికోణాలు పాత నిబంధన బోధలను వాస్తవంగా పరస్పరం వ్యతిరేకిస్తున్నాయని ఈ వచనాలు బోధిస్తున్నట్టు అనేక మంది క్రైస్తవులు అర్థం చేసుకున్నారు. ఇటువంటివారి హేతువాదం సర్వసాధారణంగా ఈ క్రింది విధంగా ఉంటుంది: ఒకనిని శరీర రీతిగా హత్యచేయడం తప్పని పాత నిబంధన బోధించినదనియు, కాని యేసు తన ధ్యాస అంతటిని ద్వేషంతో నిండిన హృదయంవైపు మళ్లించాడనియు వారంటారు. పాత నిబంధన శారీరక వ్యభిచారమును నిషేధించింది, కాని యేసు హృదయంలోని వ్యభిచారమును గూర్చి చెబుతూ ఒక అడుగు ముందుకు వేశాడు. విడాకులకు సంబంధించినంత వరకు, పాత నిబంధన విడాకులను ఎన్నో కారణాలనుబట్టి అనుమతించినదని అనేకులు నమ్ముతారు, అయితే యేసు పాత నిబంధన చేయుచున్న ఈ బోధను అంగీకరించక, లైంగిక సంబంధమైన దుర్నీతి మాత్రమే విడాకులియ్యడానికి అసలు ఆధారమని పట్టుబట్టాడు. ఒట్టుపెట్టుకొనుట గూర్చి అయితే, పెట్టుకొనిన ఏ ఒట్టునైనను విచ్ఛిన్నము చేయకూడదు అని పాత నిబంధన బోధించింది, కాని ఆయన అనుచరులు ఎన్నడును ఒట్టుపెట్టుకొనకూడదని యేసు ఆదేశించాడని వారు వాదిస్తారు. వ్యక్తిగతంగా పగతీర్చుకొను వాడుకను — "కంటికి కన్ను" — పాత నిబంధన ఆమోదించింది, కాని మనము క్షమించాలని యేసు బోధించాడని ఇదే విధమైన అర్థవివరణ చెప్పేవారు తరచుగా నమ్ముతుంటారు. పొరుగువారిని ప్రేమించి, శత్రువులను ద్వేషించమని పాత నిబంధన బోధించినదనియు, కాని యేసు శత్రువులను కూడా ప్రేమించమంటూ ఈ విషయాన్ని విస్తృతంచేశాడని వారు భావిస్తుంటారు.

యేసు బోధలను గూర్చి ప్రజాదరణ పొందిన ఈ బోధలు సత్యానికి లేశమైనా సమీపంగా ఉన్నాయని చెప్పుకొనబడినట్లయితే, యేసు తన అనుచరులను పాత నిబంధన యొక్క నీతి విషయాలను గూర్చిన అధికారము నుండి విముక్తులను చేయడానికి వచ్చాడని మనము అనుకోడానికి మన దగ్గర మంచి హేతువే ఉన్నదని చెప్పుకొనవచ్చు. కాని, మత్తయి సువార్త 5వ అధ్యాయములో యేసు వాస్తవంగా బోధించిన విషయాలను మనము మనస్సుపెట్టి మరింత లోతుగా ధ్యానం చేసినప్పుడు ఈ దృష్టికోణం ఏ మాత్రమును సరైనది కాదని తెలుసుకుంటాము. యేసు బయలుపరచిన విషయాలు పాత నిబంధన కంటె ఎక్కువ గొప్పవైనప్పటికిని, పాత నిబంధన బోధలను ఆయన ఏ విధంగాను పరస్పరం వ్యతిరేకించలేదు. విశేషంగా, పాత నిబంధన బోధలను గూర్చిన కొన్ని అపార్థములు తప్పని తన ప్రతివాదముతో నిరూపించడం ద్వారా పాత నిబంధనను ధృవీకరించాలనేదే ఆయన తాత్పర్యమైయుండినది.

యేసును సరిగా అర్థం చేసుకోవాలంటే, మత్తయి 5వ అధ్యాయములో యేసు పాత నిబంధన విషయంలో తన అసమ్మతిని తెలియజేయడంలేదనే వాస్తవాన్ని మనము గమనించాల్సి ఉంటుంది. అలా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కాకుండా, శాస్త్రులు మరియు పరిసయ్యులు పాత నిబంధనకు అర్థవివరణ చెప్పిన విధానాలను ఆయన ఆక్షేపించాడు. యేసు ఇహలోకంలో జీవించియుండిన రోజులలో, వాస్తవంగా బైబిలు కొందరికి మాత్రమే నేరుగా అందుబాటుగా ఉండేది, మరియు ఈ హేతువునుబట్టియే, ఇశ్రాయేలులోని సామాన్య ప్రజానీకం వారి మతసంబంధమైన నాయకుల బోధలపై అత్యధికంగా ఆధారపడ్డారు. మత్తయి 5వ అధ్యాయములో యేసు, మనమింతకు మునుపే చూచినట్టు తారతమ్యములను రూపొందించాడు, ఈ విషయాన్ని మనము ముందు కూడా చూస్తాము, ఆయన పాత నిబంధనతో సరైన సామరస్యము కలిగియుండిన తన సొంత దృష్టికోణాలను, శాస్త్రులు మరియు పరిసయ్యులు పాత నిబంధనకు చేర్చిన సాంప్రదాయాలతో పోలుస్తూ, ఈ రెండింటి నడుమ గల తారతమ్యమును విశదీకరించాడు. సవివరమైన అనేక వర్ణనలు ఈ విషయాన్ని రుజువుచేస్తాయి.

మొదటిగా, యేసు చెప్పబడిన మరియు వినిన విషయాలతో వ్యవహరించాడనే విషయాన్ని మనము గమనించాలి. అనగా, ఆయన పాత నిబంధన కంటే విశేషంగా వాక్ రూపమైన సాంప్రదాయాలను గూర్చి ఆందోళనచెందుచుండెను అని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. యేసు మరియు ఇతర క్రొత్త నిబంధన పురుషులు పాత నిబంధనను ప్రస్తావించినప్పుడు, వారు "వ్రాయబడియున్న" లేదా "చదువబడిన" విషయాలను గూర్చి చెప్పారు. క్రొత్త నిబంధనలో ఈ విధంగా పరిచయము చేయబడిన ఏ విషయాన్నైనను, ఎచ్చోటనైనను, యేసు కొట్టివేయలేదు. కాని కొండ మీద ప్రసంగంలో, ఆయన ప్రజలకు "చెప్పబడిన" వాటిని ఆక్షేపించాడు; ప్రజలు "వినిన" విషయాలను ఆయన ఆక్షేపించాడు. శాస్త్రులు మరియు పరిసయ్యులు చెప్పుచుండిన దానికిని, ఆయన చెప్పుచుండిన దానికిని గల తారతమ్యమును యేసు పోల్చి చూపించాడని దీనినే మామూలు మాటలలో చెప్పుకొనవచ్చు. పాత నిబంధనలో వ్రాయబడియున్న విషయాలను గూర్చి కాదు, కాని ఇశ్రాయేలులోని ఇతర ఉపదేశకుల చేత అవి కొనసాగునట్లు చేయబడిన వాక్రూపమైన సాంప్రదాయాల విషయంలో యేసు తన అసమ్మతిని తెలిపాడు. అందుచేతనే ఆయన వ్రాయబడియున్న విషయాల కంటె విశేషంగా చెప్పబడిన విషయాలను పదే పదే ప్రస్తావించుచుండెను.

దీని దృష్ట్యా, పాత నిబంధనకు సంబంధించిన వాక్ రూపమైన ఈ అర్థవివరణలను గూర్చి యేసు వాస్తవంగా చెప్పిన విషయాలను మనము మరి ఎక్కువ లోతుగా, ధ్యానపూర్వకంగా చూడాల్సి ఉంటుంది. యేసు వెలికితీసిన ఈ తారతమ్యములను గూర్చి మనము మరొక సారి ఆలోచన చేద్దాము.

నరహత్య సమస్యకు ద్వేషమును ముడిపెట్టడానికి యేసు నరహత్య యొక్క నిషేధాన్ని విస్తృతం చేశాడని అనేకులు నమ్ముతున్నప్పటికిని, పాత నిబంధన నరహత్యను మాత్రమే కాదు, కాని దేవుని ప్రజల నడుమ ఉండిన అభిప్రాయభేదాన్ని కూడా ఖండించినదని తెలుసుకొనడం ముఖ్యం. దేవుని ప్రజల మధ్య నెలకొని ఉండాల్సిన సామరస్యము మరియు సమాధానమును గూర్చిన పాత నిబంధన ఆదర్శం కీర్తనలు 133:1లో చక్కగా వ్యక్తంచేయబడింది:

> సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! కీర్తనలు 133:1

అభిప్రాయబేధం ఒకనిని అక్షరాలా హత్యచేయడానికి దారితీయనంత వరకు అది సరే అన్నట్టు, యేసు దినములలో ప్రజాదరణ పొందిన సంప్రదాయాలు దానిని మన్నించాయి. దీనికి తారతమ్యంగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవానికి పాత నిబంధన ప్రమాణములను పునరుద్ఘాటిస్తూ ఇట్టి అబద్ధ బోధ తప్పని యేసు తన ప్రతివాదంతో నిరూపించాడు. సరికదా, నరహత్యను గూర్చిన ఇట్టి నిషేధాజ్ఞకు ద్వేషమును గూర్చిన నిషేధంతో సంబంధం కలుపుతూ ఆయన నిరూపించాడు.

వ్యభిచారము విషయానికొస్తే, హృదయంలోనే వ్యభిచరించుటను చేర్చడానికి యేసు వ్యభిచార నిషేధాజ్ఞను విస్తరించి చెప్పాడని అనేకులు నమ్ముతారు. కాగా, పాత నిబంధన కోరిన విషయాలను గూర్చి యేసు తన అసమ్మతిని వ్యక్తంచేయలేదని లేదా విస్తరించి చెప్పలేదని మరొక పర్యాయం సులభంగా గమనించవచ్చు. ఎంతైనా, దేవుని ప్రజలు శారీరక వ్యభిచారమును మాత్రమే మానుకొనవలెనని పాత నిబంధన కోరలేదు; తీవ్రమైన వ్యామోహమును, లేదా తలంపులతో హృదయములోనే వ్యభిచరించడమును కూడా నిషేధించింది. నిర్గమ 20:17లో ఇలా వ్రాయబడియున్నది:

> నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు. నీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను అతని దాసినైనను అతని యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు అని చెప్పెను (నిర్గమ 20:17).

మరొకని భార్యను ఆశించడమును పదవ ఆజ్ఞ సుస్పష్టంగా నిషేధించింది. కాబట్టి, యేసు యొక్క వాదోపవాదము పాత నిబంధన నియమమును కొట్టివేయుచుండలేదు గాని అది పాత నిబంధనను పునరుద్ఘాటించుచుండినదని మనము గమనిస్తున్నాము.

మరొక పర్యాయం, విడాకుల విషయంలో యేసు పాత నిబంధనతో ఏకీభవించలేదని అనేకమంది విశ్వాసులు నమ్ముతున్నారు. కాని యేసు దినములలో, వారు న్యాయపరంగా సరైన కాగితాలు ఇచ్చినంత వరకు, ఆచరణాత్మకమైన ఏ కారణంచేతనైనను వారు తమ భార్యలకు విడాకులిచ్చే హక్కు పాత నిబంధన శాసనము వారికిచ్చిందని ఇశ్రాయేలులోని మతసంబంధమైన అనేకమంది నాయకులు నమ్ముచుండిరనే విషయాన్ని మనము అర్థం చేసుకోవాలి. అయితే ఇటువంటి నడవడిని దేవుడు ఆమోదించడని పాత నిబంధన స్పష్టంగా సూచిస్తుందని మనకందరికి తెలిసిందే. మలాకీ 2:16లో ఇలా వ్రాయబడియున్నది:

> భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియ అని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు (మలాకీ 2:16).

మత్తయి 19:3-9లో యేసు విడాకులను గూర్చిన తన అభిప్రాయమేమిటో మరి ఎక్కువ వివరంగా వర్ణించాడు, మరియు ప్రత్యేకంగా ఆదాము హవ్వల సృష్టి ఉదంతమును ప్రస్తావిస్తూ, పాత నిబంధన ఆధారంగానే ఆయన విడాకులను వ్యతిరేకించుచుండెననే తన దృక్పథాన్ని ఆయన సువిదితం చేశాడు.

యేసు పాత నిబంధన ప్రకారం ఒట్టుపెట్టుకొనుటను గూర్చిన అభ్యాసమును అక్షేపించాడని అనేకులు అనుకుంటారు. కాని, ఈ సందర్భంలో కూడా యేసు పాత నిబంధన బోధను కాదు కాని దాని బోధలు వక్రీకరింపబడుటను వ్యతిరేకించాడు. స్పష్టంగా, ఒకడు తన మాట నిలబెట్టుకొనునని ఒట్టుపెట్టుకొననంత వరకు, అబద్ధమాడుట అనుమతింపబడిందని యేసు రోజులలో కొందరు బోధించారు. ఇట్టి బోధతో యేసు ఏకీభవించలేదు సరికదా కేవలము శపథములను ఉల్లంఘించు అబద్ధములను

మాత్రమే కాదు కాని అబద్ధమాడుటనే పాత నిబంధన నిషేధించినదని పట్టుబట్టాడు. సామెతలు 6:16-17లో ఇలా వ్రాయబడియున్నది:

> **యెహోవాకు అసహ్యమైనవి ఆరు గలవు, ఏడును ఆయనకు హేయములు: అవేవనగా, అహంకార దృష్టియు, కల్లలాడు నాలుకయు (సామెతలు 6:16-17).**

ఈ హేతువు చేతనే యేసు మత్తయి 5:37లో ఇలా సెలవిచ్చాడు:

> **మీ మాట, "అవునంటే "అవును," "కాదంటే" "కాదు అని యుండవలెను (మత్తయి 5:37).**

యేసు పాత నిబంధనతో ఏకీభవించలేదు, కాని శాస్త్రుల మరియు పరిసయ్యుల వాక్ రూపమైన సాంప్రదాయాలు పాత నిబంధన ప్రమాణాలను నెరవేర్చలేదని స్పష్టంగా చూపించాడు.

పగతీర్చుకొనుటను పాత నిబంధన ఆమోదించింది కాని యేసు ఆమోదించలేదని అనేకులు నమ్ముతారు. కాని ఆది యందు నిర్గమ 21:24వ వచనంలోని "కంటికి కన్ను" అనే పాత నిబంధన శాసనము ఇశ్రాయేలులోని అధికారిక న్యాయస్థానాలలోని న్యాయాధిపతులకు మార్గదర్శకంగా ఉండటానికి రూపొందించబడింది. న్యాయాధిపతులు వారి తీర్పులను మరియు శిక్షలను న్యాయసమ్మతంగాను, చేసిన నేరానికి తగ్గట్టుగాను తీర్చవలసి యుండిందని ఒక్క మాటలో చెప్పుకొనవచ్చు. ఈ ప్రమాణము పరస్పరం వ్యక్తుల మధ్య తలెత్తు సమస్యలకు వర్తింపజేయబడాలని ఎన్నడును ఉద్దేశింపబడలేదు. దానికి బదులుగా, ఇలాంటి సందర్భాలలో యుక్తంగా ప్రవర్తించడానికి దయ మరియు కనికరము మార్గదర్శకమై యుండాలని పాత నిబంధన బోధించింది. లేవీయ 19:18లో ఇలా వ్రాయబడియున్నది:

> **కీడుకు ప్రతికీడు చేయకూడదు. నీ ప్రజల మీద కోపముంచుకొనవద్దు . . . నేను యెహోవాను (లేవీయ 19:18).**

యేసు దినములలో "కంటికి కన్ను" అనే నియమము వ్యక్తిగతంగా పగతీర్చుకొనుటకు దేవుడు ఆమోదించినదై యున్నదని ప్రజలు నమ్మారు. ఎవరైనా నీకు ఏదైనా హాని చేసిన ప్రతిసారి, అతనికి అదే విధమైన సమాన హాని చేయడానికి నీకు హక్కు ఉన్నది అనే నమ్మకముండేది. కాని నియమము ఈ విధంగా వక్రీకరింపబడుటతో యేసు ఏకీభవించలేదు మరియు ఆయన పాత నిబంధన బోధను ధృవీకరిస్తూ మనము అన్యోన్య సంబంధములలో దయను చూపించాలని పలికాడు.

చివరిగా, శత్రువులను ప్రేమించు విషయానికొస్తే, శత్రువులను ద్వేషించుట అంగీకరింపబడిందని పాత నిబంధన బోధించినదనే తప్పుడు నమ్మకము అనేకులలో నెలకొనియున్నది. లేవీయ 19:18లో "నీ పొరుగు వానిని ప్రేమింపవలెను" అనే ఆజ్ఞ సరిసమానంగా "నీ శత్రువులను ద్వేషించుము" అని చెప్పుకోడానికి కూడా సముచితమైనదే అని యేసు దినములలోని కొందరు ఉపదేశకులు భావించినట్టు స్పష్టమవుతుంది. కాని సహజంగానే, పాత నిబంధన ఎన్నడును ఇవ్విధమైనది ఏదియును బోధించదు. వాస్తవానికి, మన శత్రువులతో వ్యవహరించాల్సిన విధమునకు సంబంధించిన ఆదేశాలు నిర్గమ 23:4లో ఇవ్వబడినవి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నీ శత్రువుని యెద్దయినను గాడిదయైనను తప్పిపోవుచుండగా, అది నీకు కనబడిన యెడల అగత్యముగా దాని తోలుకొనివచ్చి వాని కప్పగింపవలెను. (నిర్గమ 23:4).

కాబట్టి, యేసు పాత నిబంధనను గూర్చిన తన సొంత దృష్టికోణాలను ఎన్నడును వ్యతిరేకించలేదని మరొక పర్యాయం స్పష్టమవుతుంది. దానికి బదులుగా, ఆయన తన దినములలో ప్రబలియుండిన తప్పుడు అర్థవివరణలను వ్యతిరేకిస్తూ పాత నిబంధన బోధల అసలైన ఉపదేశములను పునరుద్ఘాటించాడు.

యేసు పాత నిబంధనకే విరోధంగా దేనినైనను బోధించాడని మనము ఊహించుకొన్నట్లయితే మనము యేసు బోధలను బహు తీవ్రంగా అపార్థం చేసుకొంటున్నామని అర్థం. మనము చూడబోతున్నట్టు, పాత నిబంధన ఏ దిశగా ముందడుగు వేయుచుండినదో యేసు తరచుగా బయలుపరుస్తూ అది ఎదురుచూచిన నమ్మకములను మరియు అభ్యాసములను వివరించాడు. ఈ కోణంలో ఆయన బోధలు పాత నిబంధన బోధలను మించినవై యుంటూ మరి ఎక్కువగా దేవుని గుణశీలమును మరియు ఆయన ప్రజల పట్ల ఆయనకుండిన చిత్తమును బయలుపరచాయి. అంతేగాని, యేసు పాత నిబంధననుగాని లేదా దాని బోధలనుగాని ఎన్నడును వ్యతిరేకించలేదు. వాస్తవానికి ఆయన పాత నిబంధనను గూర్చిన అసత్యపు అర్థవివరణలను వ్యతిరేకించాడు.

పాత నిబంధనను గూర్చి యేసు కలిగియున్న దృక్పథములు వ్యతిరేకార్థమైనవిగా ఉన్నట్టు కనిపించునవి వాస్తవానికి అవి ధృవీకరణములై యున్నవనే విషయాన్ని చూశాము, గనుక ఇప్పుడు పాత నిబంధన యొక్క అధికారము మరియు ఆయన అనుచరులకుండిన పొందికను గూర్చిన యేసు ధృవీకరణములు అతి సులభంగా కనుగొనబడగల ఇతర వాక్యభాగములను మనము చూడవలసి యున్నది.

## నిర్మాణాత్మకమైన ధృవీకరణములు

సామాన్యంగా చూస్తే, పాత నిబంధన లేఖనములను గూర్చి క్రీస్తు కలిగియుండిన నిర్మాణాత్మకమైన దృష్టికోణమును మనము చూడగల విధములు అనేకమున్నాయి. ఉదాహరణకు, పాత నిబంధన లేఖనములు తన సొంత బోధలకు మూలాధారమైయున్నవని ఎడతెరిపిలేకుండా ఆయన ప్రస్తావించాడు. ధర్మశాస్త్రమిచ్చిన మోషేకును ప్రవక్తలకు అధిపతియైన ఏలీయాకును మధ్య నిలబడినట్టుండి, రూపాంతర కొండపై ఆయన తన మహిమను ప్రదర్శించాడు. ఇంకా, ఆయన తన జీవితకాలమందంతటను పాత నిబంధన బోధలన్నిటికి పూర్ణ హృదయంతో లోబడుచుండుటకే తనను తాను అంకితం చేసుకున్నాడు.

అయితే పాత నిబంధన విషయమై యేసుకుండిన నిర్మాణాత్మకమైన వైఖరిని గూర్చిన నిర్దిష్టమైన ఉదాహరణముల కొరకు మనము కొండ మీద ప్రసంగమును మరొక పర్యాయం చూద్దాము. మత్తయి 5:17-18లో యేసు యేమని సెలవిస్తున్నాడో వినండి:

> ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు. ఆకాశమును

> భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను (మత్తయి 5:17-18).

ఆయన ధర్మశాస్త్రమునుగాని ప్రవక్తల పలుకులనుగాని కొట్టివేయడానికి రాలేదని యేసు ఇచ్చట బహు శక్తిమంతముగా పలుకుతున్నాడు. అదొక అతి చిన్న అక్షరమే కావచ్చు లేదా పొల్లు కావచ్చు, సమస్తము అంతమయ్యే వరకు పాత నిబంధనలోని ప్రతి వివరము అమలులో ఉంటుందని ఆయన పట్టుబట్టాడు.

దురదృష్టవశాత్తు, యేసు చెప్పింది ఒకటైతే, ఆయన ఉద్దేశించినది తాను చెప్పిన దానికి బొత్తిగా వ్యతిరేకమైనదని అనేక పర్యాయాలు క్రైస్తవులు అనుకుంటారు. "కొట్టివేయుటకు నేను రాలేదు కాని నెరవేర్చుటకే" అని చదివి, "నేను పాత నిబంధనను కొట్టివేయుటకు రాలేదు కాని అది పొందికలేనిదని చెప్పడానికే" అని యేసు భావించాడని అనుకుంటారు. కాని యేసు ఆ తరువాత మత్తయి 5:19లో పలికిన మాటలు గమనించడం ద్వారా, యేసు భావించినది అది కాదని స్పష్టమవుతుంది. అక్కడ ఇలా చదువుతాము:

> కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోకరాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును (మత్తయి 5:19).

యేసు చెబుతున్నది ఏమిటో గమనించండి. మనుష్యులు ఈ ఆజ్ఞలు గైకొననట్లయితే, లేదా ఆజ్ఞలలో అత్యల్పమైనదని పరిగణింపబడు దానినైనా సరే లక్ష్యపెట్టనవసరం లేదని వారు ఇతరులను ప్రోత్సహించినట్లయితే, వారు పరలోక రాజ్యములో అల్పులనబడును. శాస్త్రులు మరియు పరిసయ్యులు పాత నిబంధన విషయంలో కోరిన వాటినే ఎన్నుకొనడానికి చాలా తెలివిగా ప్రవర్తించుచుండిరని యేసు ఎరిగియుండెను. కాబట్టి, తన శిష్యులు ఏవో కొన్ని ఏరికోరి ఎంపికచేసుకొన్నవి కాదు, కాని పాత నిబంధనలోని వివరాలన్నిటిని రూఢిపరచుకొని ఈ మీదట వాటిని అనుసరించాలని ఆయన పట్టుబట్టాడు. విశ్వాసనీయంగా ఆయనను వెంబడించుచుండినవారందరు పాత నిబంధన వివరాలలోని ప్రతి విషయానికి లోబడవలెనని క్రీస్తు ఆశించాడు. వాస్తవానికి, మనము పాత నిబంధన అంతటికి లోబడినప్పుడే, శాస్త్రులు మరియు పరిసయ్యుల కంటె మరి శ్రేష్టమైన గమ్యము కొరకు నిరీక్షించవచ్చుననే విషయాన్ని ఆయన ధృవీకరిస్తున్నాడనునంతగా పాత నిబంధన అధికారమును గూర్చి ఆయన పట్టుబట్టాడు. మత్తయి 5:20లో యేసు ఇలా సెలవిస్తున్నాడు:

> శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను (మత్తయి 5:20).

యేసు మాటలు ఎన్నో ప్రయోగాత్మకమైన ప్రశ్నలను లేవదీస్తున్నాయని ఇక్కడ మనము ఒప్పుకొనక తప్పదు. పాత నిబంధన బోధలన్నిటికి లోబడమంటే ఆధునిక ప్రపంచములో దానర్థమేమిటి?

క్రైస్తవులు పాత నిబంధన ఆజ్ఞలను, అది ఎంతటి అల్పమైనదైనా, ఈనాడు ఎలా పాటించాలి? ముందు పాఠములలో మనము ముఖ్యమైన ఈ ప్రశ్నలను చర్చిస్తాము, కాని ప్రస్తుతానికి యేసు ఎంతో తేటగా బోధించిన ప్రాథమిక సూత్రమును గూర్చి పట్టుబట్టుట చాలు — ఆయన అనుచరులు పాత నిబంధనను దేవుని అధికారపూర్వకమైన వాక్కుగా పరిగణించాలని వారికి పిలుపునిచ్చాడు. పాత నిబంధన పొందికలేనిదని వారు దానిని తృణీకరించకూడదు. విశేషంగా వారు దానిని నేర్చుకుంటూ దానిలోని ప్రతి విషయానికి లోబడవలెను.

## పౌలు బోధలు

క్రైస్తవ జీవితానికి పాత నిబంధన పొందికగలదై యుండునట్లు ఆశించాలని యేసు మనకు ఎలా బోధించాడో మనము తెలుసుకున్నాము గనుక, ఇప్పుడు అపొస్తలుడైన పౌలు యొక్క సాక్ష్యమును సంక్షిప్తంగా చూద్దాము. పాత నిబంధనను గూర్చిన అతని ఆమోదమును అర్థం చేసుకోడానికి, పాత నిబంధనను గూర్చి ఆయన చేసిన వ్యాఖ్యానాలను మనము యేసు మాటలను అన్వేషించినట్టే అన్వేషించుదాము. మొదటిగా, అవి పాత నిబంధన నియమమును గూర్చి వ్యతిరేకార్థమైనవిగా ఉన్నట్టు స్పష్టమవుతున్న పౌలు యొక్క వ్యాఖ్యానాలను చూద్దాము. రెండవదిగా, పాత నిబంధన పొందికను గూర్చి అతని నిర్మాణాత్మకమైన ధృవీకరణములను మననం చేద్దాము. మొదట, పాత నిబంధనను గూర్చి వ్యతిరేకార్థకమైనవిగా ఉన్నట్టు కనిపించు పౌలు యొక్క అంచనాలను చూద్దాము.

### వ్యతిరేకార్థకమైన వ్యాఖ్యలు

విచారకరమైన విషయమేమంటే, వాస్తవానికి పౌలు పాత నిబంధనను చాలా వ్యతిరేకించుచుండెనని నేడు అనేక మంది క్రైస్తవులు నమ్ముతున్నారు. చిత్తశుద్ధిగల ఈ విశ్వాసులంతా అపొస్తలుని పత్రికలలోని అనేక వాక్యభాగాలను ఎత్తి చూపిస్తారు, కాని మన చర్చకోసమని మనము ఒకే ఒక్క ఉదాహరణమును తీసుకుందాము. గలతీ 3:1-6లో ఈ క్రింది మాటలు వ్రాయబడియున్నవి.

> ఓ అవివేకులైన గలతీయులారా! మిమ్మును ఎవరు భ్రమపెట్టెను? సిలువ వేయబడినవాడైనట్టుగా యేసు క్రీస్తు మీ కన్నుల యెదుట ప్రదర్శింపబడెనుగదా? ఇది మాత్రమే మీ వలన తెలిసికొనగోరుచున్నాను: ధర్మశాస్త్ర సంబంధ క్రియల వలన ఆత్మను పొందితిరా లేక విశ్వాసముతో వినుటవలన పొందితిరా? మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, ఇప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా? వ్యర్థముగానే యిన్ని కష్టములు అనుభవించితిరా? అది నిజముగా వ్యర్థమగునా? ఆత్మను మీకు అనుగ్రహించి, మీలో అద్భుతములు చేయించువాడు ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలననా లేక విశ్వాసముతో వినుటవలననా చేయించుచున్నాడు? (గలతీ 3:1-5).

దేవుని గూర్చియు ఆయన చిత్తమును గూర్చియు పాత నిబంధన బయలుపరచిన దాని కంటె ఎక్కువగా క్రీస్తే బయలుపరచాడని పౌలు నమ్మాడని మనమిప్పుడు తక్షణమే ఒప్పుకొనక తప్పదు. క్రొత్త నిబంధన విశ్వాసము మరి ఎక్కువ సంపూర్ణమైన ప్రత్యక్షతయై యుండినదని అతడు నమ్మాడు. కాని

తరచుగా, సద్దుదేశంగల క్రైస్తవులు ఇటువంటి వాక్యభాగాలను చదివిన తరువాత పాత నిబంధన పొందికలేనిదని పౌలు నమ్మాడని అనుకుంటారు. కాని నిజానికి, పాత నిబంధన పొందికను పౌలు కాదనలేదు. పాత నిబంధన అనుచితంగా వినియోగింపబడుటను మాత్రమే ఆక్షేపించాడు.

గలతీయులు పరిశుద్ధాత్మను ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలన పొందారో లేక విశ్వాసముతో వినుటవలన పొందారో అని వారిని పౌలు 2వ వచనంలో అడుగుతున్నాడు. వారు దేని మీద ఆధారపడ్డారు అని 3వ వచనములో అడుగుతున్నాడు. వారు ఆత్మతో ఆరంభించి, మానవ ప్రయాసంపై ఆధారపడటానికి ఆరంభిస్తారా? ఆత్మ చేసిన అద్భుతములు వారు ధర్మశాస్త్రమును అనుసరించుచున్నందు వలన చేయబడినవో లేక వారు సువార్తను నమ్మినందు వలన చేయబడినవో అని 5వ వచనంలో ప్రశ్నిస్తున్నాడు. క్రైస్తవ విశ్వాసము వలన కలుగు ఆశీర్వాదములు ధర్మశాస్త్రమును అనుసరించుట ద్వారా కలుగవు కాని క్రీస్తు సువార్తయందు విశ్వాసముంచుట వలననే కలుగుననేది పౌలు పేర్కొనబడిన ప్రతి ఒక్క సందర్భములోను నొక్కివక్కాణించ దలచిన విషయమైయుండినది.

పౌలు పాత నిబంధన పొందికను మరియు అధికారమును తృణీకరించి వాటి స్థానంలోనే క్రైస్తవ విశ్వాసమును మరియు పరిశుద్ధాత్మను ఉంచాడనే తలంపును ఇవి మరియు పౌలు రచనలలోగల ఇటువంటి ప్రకటనలు అనేకుల మనస్సులలో కలుగజేస్తున్నాయి. వాస్తవానికి, తర్కము ఈ విధంగా ఉంది: అనుదిన క్రైస్తవ జీవితంలో పాత నిబంధన పొందిక గలదని చూడాలనేది తరచుగా సువార్త నుండి పైదొలగజేస్తుంది.

అట్లయినను, మనము ఈ వచనముల సందర్భాన్ని మరి ఎక్కువ జాగ్రత్తతో చూచినప్పుడు యేసు వలెనే, పౌలు కూడా పాత నిబంధనను వ్యతిరేకించలేదనే విషయం తెలిసిపోతుంది. పాత నిబంధనను దూషించుటను పౌలు వ్యతిరేకించెను. న్యాయపరమైన మతమునకు అనగా, సత్క్రియల వలన రక్షణ పొందవచ్చునని చెప్పిన మతమునకు మూలాధారంగా పాత నిబంధన తప్పుగా ఉపయోగించబడుటకు పౌలు వ్యతిరేకంగా నిలువబడ్డాడు. ఈ వాక్యభాగంలో, ధర్మశాస్త్రమును గైకొనుట వలన రక్షణ పొందవచ్చుననే అబద్ధ బోధల ద్వారా గలతీయులను ధర్మశాస్త్ర సంబంధమైన తీర్పు క్రిందకు తెచ్చిన బోధకులను పౌలు వ్యతిరేకించాడు. ఇట్టి అబద్ధ బోధకు తారతమ్యంగా, పాత నిబంధన యొక్క యథార్థమైన ఉపదేశములతో క్రీస్తు సువార్త సామరస్యం గలదైయున్నదని పౌలు దృవీకరించాడు. ఈ పరిస్థితిని పౌలు అటుతరువాత గలతీ 3వ అధ్యాయంలో సంబోధించిన తీరును గమనించండి. 10-14 వచనాలలో ఇలా వ్రాయబడియున్నది:

> ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు: ఎందుకనగా ధర్మశాస్త్రగ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది. ధర్మశాస్త్రముచేత ఎవడును దేవునియెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును. ధర్మ శాస్త్రము విశ్వాససంబంధమైనది కాదు గాని దాని విధులను ఆచరించువాడు వాటివలననే జీవించును. . . . క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపము నుండి విమోచించెను; ఇందునుగూర్చి మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది (గలతీ 3:10-14).

ఈ వాక్యభాగము స్పష్టం చేస్తున్నట్టు, వారి రక్షణార్థం ధర్మశాస్త్రమునకు లోబడుటపై ఆధారపడినవారిని పౌలు వ్యతిరేకించాడు. ధర్మశాస్త్రము చేత నీతిమంతులుగా తీర్చబడగోరినవారిని ఆయన వ్యతిరేకించాడు. మతపరమైన మన అభ్యాసం ఇలా ఉన్నప్పుడు, మనము శాపగ్రస్తులమవుదుము, ఎందుకనగా మనము ఎన్నటికిని పరిపూర్ణంగా లోబడనేరము. మన మీద పడాల్సిన శాపమును తన మీద వేసుకొనిన క్రీస్తునందు విశ్వాసముంచడమే ఇట్టి శాపము నుండి తప్పించుకొనుటకు ఒకే ఒక్క మార్గము.

అయితే, పౌలు పాత నిబంధననే వ్యతిరేకించలేదు. పాత నిబంధన యొక్క యథార్థమైన బోధలు క్రైస్తవులకు పొందికలేనివని పౌలు పరిగణించాడా? నిరపేక్షంగా, లేదు. వాస్తవానికి, రక్షణ విశ్వాసము ద్వారా మాత్రమే కలుగుతుందని ఋజువుచేయడానికి పౌలు పాత నిబంధనను ఉపయోగించాడు. గలతీ 3:11లో ఆయన హబక్కూకు 2:4ను ఉల్లేఖించి చెప్పాడు, మరియు అక్కడ ప్రవక్త ఇలా పలుకుతున్నాడు:

> . . . అయితే నీతిమంతుడు విశ్వాసము మూలముగా బ్రదుకును (హబక్కూకు 2:4).

పౌలు మాటల ప్రకారం, విశ్వాసము మూలముగా మాత్రమే రక్షణ కలుగుతుందనే క్రైస్తవ సువార్త వాస్తవంగా పాత నిబంధన బోధలనుబట్టి నిజమైనదైయున్నది.

పాత నిబంధనను గూర్చి పౌలు యొక్క వ్యాఖ్యానాలు వ్యతిరేకార్థమైనవిగా ఉన్నట్టు తెలుస్తున్నవి, నిజానికి నీతి క్రియలకు పాత నిబంధన ఒక పద్ధతియున్నట్టు తప్పుగా ఉపయోగింపబడుచుండిన విషయానికి వ్యతిరేకమైన వ్యాఖ్యానాలై యున్నవనే విషయాన్ని మనము చూశాము, గనుక క్రీస్తు అనుచరులకున్న పాత నిబంధన యొక్క అధికారమును మరియు పొందికను ఈ అపొస్తలుడు బహు బలముగా ధృవీకరించాడని తెలుసుకోడానికి అది సహాయపడుతుంది.

## నిర్మాణాత్మకమైన ధృవీకరణములు

సామాన్యంగా చెప్పుకుంటే, వాస్తవానికి పౌలు తన సొంత దేవశాస్త్రమును సమర్థించుకోడానికి పాత నిబంధనను లెక్కలేనన్ని సార్లు ప్రస్తావించాడు. తన రచనలన్నిటిలోను పాత నిబంధనను గూర్చిన ఉల్లేఖనములు మరియు పరోక్ష ఉదాహరణములు కనబడతాయి. కాని మరి ఎక్కువ స్పష్టంగా, పాత నిబంధన వారి జీవితాలకు చాలా పొందికగలదై యుండాలని క్రైస్తవులు కోరుకోవాలని కూడా పౌలు బోధించాడు. రోమా 15:4లో గల అతని మాటలను చూడండి:

> ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి (రోమా 15:4).

ఈ వాక్యభాగమును బట్టి, మన క్రైస్తవ నిరీక్షణను అభివృద్ధి చేసుకుంటూ దానిని నిర్వహించడానికి పాత నిబంధన ఆవశ్యకమై యున్నది. పాత నిబంధనలోని కథనములను, కీర్తనలను, వాగ్దానములను

మరియు తీర్పులను మనము చదువుచుండు కొలది, క్రీస్తునందలి మన నిరీక్షణ బలముగా ఎదుగుచుండును.

నిస్సందేహంగా, పాత నిబంధన పొందికను గూర్చి పౌలు యొక్క అత్యంత బలమైన మరియు స్పష్టమైన ధృవీకరణము 2 తిమోతి 3:16 మరియు 17లో ఉన్నది.

> దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16-17).

ఈ వచనము దాదాపు క్రైస్తవులందరికి సుపరిచితమే, కాని "ప్రతి లేఖనము" అనే మాటలు క్రొత్త నిబంధనను సూచించాయని మనము తరచుగా ఊహిస్తుంటాము. అవును, ఈ మాటలు క్రొత్త నిబంధన విషయమై మనకుగల దృష్టికోణమును గూర్చిన భావాలు కలిగియున్నాయనుటలో సందేహమేమియు లేదు, కాని పౌలు ఈ "లేఖనము"ను గూర్చి తిమోతికి మరొక చోట వ్రాసినప్పుడు, ఆయన మనస్సులో ముఖ్యంగా పాత నిబంధన ఉండినది. కాబట్టి, పాత నిబంధన మనకియ్యగలుగుతున్న ఆశ్చర్యకరమైన విషయాలను గమనించండి. పాత నిబంధన ప్రతి సత్కార్యము నిమిత్తము ఉపదేశిస్తుంది, ఖండిస్తుంది, తప్పుదిద్దుతుంది, మరియు నీతియందు శిక్షచేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, పాత నిబంధన క్రైస్తవ జీవితానికి దాదాపు అనివార్యమై యున్నంతటి పొందికగలదై యున్నదని పౌలు చెప్పాడు.

కాబట్టి, పాత నిబంధన అధ్యయనమును మనము మొదలుపెట్టుచుండగా, మనకును మరియు పాత నిబంధనకును మధ్య నున్న దూరమును మాత్రమే మనము అంగీకరించము. కాని మనకు నేడున్న పాత నిబంధన పొందికను గూర్చి మనము ఉన్నతమైన ఆశలు కలిగియుండాలని క్రొత్త నిబంధన మనకు పిలుపు నిచ్చుచున్నదని కూడా చూచుకోవాలి. పాత నిబంధనను అధ్యయనము చేయడమంటే, ఏదో పొందిక లేని దానిని గూర్చి సమయం వెచ్చించడం కాదు. పాత నిబంధనను అధ్యయనము చేయడమంటే, రక్షణార్థమై మనలను జ్ఞానవంతులను చేయగల గ్రంథమును అధ్యయనము చేయడమని అర్థం.

ఇప్పుడు ఈ పాఠంలో, మనము మన మూడవ ముఖ్యాంశమును చూద్దాము: నేడు మనము పాత నిబంధనను ఎలా అన్వయించుకొనవలెను.

## మనకు అన్వయము

పాత నిబంధనను అర్థం చేసుకొని అన్వయించడమనేది అపారమైన పని అని మనము ఈ పాఠంలో జరిపిన సంక్షిప్తమైన చర్చ ద్వారా విశదమవుతుంది. క్రీస్తు అనుచరులు పాత నిబంధనను అధ్యయనం చేస్తూ దానిని అన్వయించుకోడానికి పరిశుద్ధాత్మ సహాయం చేస్తాడని తెలిసికొనడం ఎంతో ఊరటను కలిగిస్తుంది. వాస్తవానికి, మన సొంత శక్తితో సాధించగల దానిని మించి సాధింపగల మార్గములలో ఆయన మనలను నడిపిస్తాడు, ఆ మార్గములను మనకు బోధిస్తాడు. కాని ఇది

ఆత్మవిశ్వాసంతో కూడిన ధైర్యాన్ని సమకూర్చుతున్నప్పటికిని, అన్ని పనులను పరిశుద్ధాత్మయే చేస్తాడని ఎదురుచూస్తూ, మనము ఏమాత్రమును ఆత్మ సంతృప్తిగలవారము కాకూడదు. దానికి బదులుగా, మన శాయశక్తులు ప్రయాసపడుతూ, బాధ్యతాయుతమైన విధానాలలో పాత నిబంధనను అన్వయించుకొనుటకు నేర్చుకొనాల్సిన సవాలును అవగాహన చేసుకొని అంగీకరించడం దేవుని యెదుట అది మన బాధ్యత అవుతుంది. ఈ బాధ్యతను గూర్చి అపొస్తలుడైన పౌలు తిమోతికి, 2 తిమోతి 2:15లో ఈ క్రింది విధంగా చెప్పాడు:

> దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము (2 తిమోతి 2:15).

పాత నిబంధనను నేటి క్రైస్తవులు అన్వయించుకొనుటను గూర్చి అన్వేషించడానికి మూడు అంశాలను చూద్దాము. పాత నిబంధనను అన్వయించుకోడానికి మనము చేసే ప్రయత్నంలో మనమెదుర్కొను సవాలును మొదట అన్వేషిస్తాము; రెండవదిగా, ఇటువంటి ప్రాచీన గ్రంథమును ఈనాడు అన్వయించుకొనడమును సాధ్యం చేసే జోడింపులను అన్వేషిస్తాము; మూడవదిగా, మనము పాత నిబంధన అన్వయించుకొనునప్పుడు పరిగణలోనికి తీసుకొనవలసిన పరిణామాలను అన్వేషిస్తాము.

## సవాలు

పాత నిబంధనను అర్థం చేసుకుంటూ, దానిని నేడు మన జీవితాలలో అన్వయించుకోడానికి మనము చేసే ప్రయత్నంలో మనమెదుర్కొనుచున్న సవాలు ఏమైయున్నది? ఈ సవాలును అనేక విధాలుగా వర్ణించవచ్చు, కాని మనము ప్రధానమైన ఒక్క విషయంపైనే మన దృష్టిని కేంద్రీకరిద్దాము: మనకును పాత నిబంధనకును మధ్య నున్న దూరమును ఎలా పూరించాలో మనము నేర్చుకొనాల్సి ఉన్నది. పాత నిబంధన యొక్క బోధికను నేడు మనకు వర్తింపజేసుకొనునట్లు దాని నుండి మనలను వేరుచేస్తున్న దూరమును ఎలా అధిగమించాలో మనము తెలుసుకొనాలి.

ఈ విషయాన్ని మనము వీలైనంత సామాన్య సంభాషణతో చెప్పుకుందాము. మనము ఇదివరకు చూచినట్టుగా, వారి కాలములో వారు ఆయన కోసం జీవించగలుగునట్లు చాలా కాలం క్రితం జీవించిన తన ప్రజలకు దేవుడు పాత నిబంధనను ఇచ్చాడు. కాని మనము చూచినట్టుగానే, మనము కూడా దాని చేత జీవించగలుగునట్లు దేవుడు పాత నిబంధనను మనకిచ్చాడు. అయితే, తేడా ఏమంటే, మనము పాత నిబంధన కాలములోని లోకమునకు పూర్తిగా భిన్నమైన లోకములో జీవిస్తున్నాము. కాబట్టి, ఈ హేతువునుబట్టి, మనకును పాత నిబంధనకును మధ్య దూరమున్నది, చాలా పెద్ద అగాధమున్నది, మరియు మన జీవితాలకు పాత నిబంధనను వర్తింపజేసుకొను విధానాన్ని తెలుసుకొనుట చాలా కష్టముగా ఉన్నది. గనుక, నేడు మనము పాత నిబంధనను మన జీవితాలకు బాధ్యతాయుతమైన విధంగా వర్తింపజేసుకొనవలసి యున్నట్లయితే, మూడు విషయాలను మనము సరిచేసుకోవాలి: మొదటిది, ఆది యందు పాత నిబంధన వచ్చినప్పుడుండిన ప్రాచీన ప్రపంచాన్ని మనము అర్థంచేసుకోవాలి. రెండవదిగా, నేటి ప్రపంచం పాత నిబంధన కాలము నాటి ప్రపంచానికి భిన్నంగా నున్న విధానముల విషయంలో శ్రద్ధ వహిస్తూ, మనకును పాత నిబంధనకును మధ్య నున్న చారిత్రిక

దూరమును దాటి వెళ్లాలి. మూడవదిగా, మనము పాత నిబంధనలో నేర్చుకొనే విషయాలను మనకును మరియు నేడు జీవిస్తున్న ఇతరులకును అన్వయించుకుంటూ మనకును పాత నిబంధనకును మధ్య నున్న దూరమును పూరించాలి.

అన్వయింపును గూర్చిన సవాలును అపొస్తలుడైన పౌలు 1 కొరింథీ 10:11లో క్రోడీకరించిన విధానాన్ని గమనించండి: ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశం నుండి నిర్గమించుటకు సంబంధించిన పాత నిబంధన కథనములను గూర్చి మాట్లడుచు, పౌలు ఇలా పలుకుతున్నాడు:

> **ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను (1 కొరింథీ 10:11).**

పౌలు ఇక్కడ మనకు ముఖ్యమైనవి కనీసం మూడు విషయాలను చెప్పుతున్నాడనే విషయాన్ని గమనించండి. మొదటిది, “ఈ సంగతులు . . . వారికి సంభవించి, . . . వ్రాయబడెను” అంటూ, సంఘటనలు మరియు రచనలను గూర్చి ఆయన మాట్లాడాడు. రెండవది, “మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను” అని చెప్పినప్పుడు, పౌలు తనను గూర్చియు కొరింథులోని తన తోటి క్రైస్తవులను గూర్చియు చెప్పాడు. మూడవదిగా, “యుగాంతమందున్న మనకు” అంటూ ఆయన క్రైస్తవులను వర్ణించినప్పుడు కొరింథీయులకును ప్రాచీన సంఘటనలు మరియు రచనలకును మధ్య ఉండిన దూరమును పౌలు ప్రస్తావిస్తున్నాడు. క్రొత్త నిబంధన విశ్వాసులు పాత నిబంధన విశ్వాసులు జీవించిన దానికి భిన్నమైన కాలములో జీవించుచుండిరనే విషయాన్ని పౌలు స్పష్టంగా అర్థం చేసుకున్నాడని ఈ మాటలు సూచిస్తున్నాయి. మనమిప్పుడు యుగాంతమందు, చరిత్ర నెరవేర్పు కాలములందున్నాము. అపొస్తలుని ఈ మాటల ద్వారా ఆ ప్రాచీన ప్రపంచంతో, మన మధ్య నున్న కాల వ్యవధి దూరముతో, మరియు నేటి ఆధునిక ప్రపంచముతో వ్యవహరించడానికి మనము సంసిద్ధులమై యుండాలనే అన్వయింపుకు సంబంధించిన సవాలును మనము అర్థంచేసుకుంటున్నాము.

మొట్టమొదటిగా, నేటి పాత నిబంధనను గూర్చిన సరైన అన్వయింపులో మన సొంత ప్రపంచం సంగతి మర్చిపోవుట కలదు. పాత నిబంధనకు దాని సొంత నియమాల ప్రకారం అర్థవివరణ చెప్పడమనేది మనము చేయాల్సిన ప్రధానమైన పనులలో ఒకటి. సహజంగానే, ఒకరు దీనిని పరిపూర్ణంగా చేయవచ్చు. అయితే మనము ఆధునిక దృష్టికోణాలలో నుండి పూర్తిగా బయటపడలేము. అట్లయినప్పటికిని, ఒక ప్రాచీన పుస్తకం సూటిగా మన కోసమే వ్రాయబడిందని నటించడానికిని, అదే పుస్తకాన్ని దాని సొంత చారిత్రిక సందర్భాల ననుసరిస్తూ చదవడానికి ప్రయత్నించుటకును మధ్య గల తేడా ఏమిటో మనకు తెలిసిందే. మనము వేల కొలది సంవత్సరముల క్రితం జీవించిన ప్రజలకు, వారి పరిస్థితులకు నిర్దిష్టముగా అనుకూలమైనదై యుండుటకు రచింపబడిన గ్రంథమును చదువుతున్నాము మరియు అన్వయించుకుంటున్నామనే వాస్తవంతో పాత నిబంధనను అధ్యయనము చేయు ప్రతి విద్యార్థి పెనుగులాడాల్సిందే. మనకుండాల్సిన ముఖ్యమైన అవగాహన ఏమనగా, దేవుడు మరియు ఆయన చేత ప్రేరేపింపబడిన రచయితలు నేరుగా మనతో మాటలాడుచుండగా వారి మాటలను మనము వినడం లేదు; వారు ఇతరులతో మాటలాడుచుండగా మనము అప్రయత్నంగా వింటున్నాము.

ఈ హేతువు చేత, ఈ లేఖనముల భావం ఆది యందు ఏమైయుండినదో అని ఏదో ఒక సందర్భములో మనము ప్రశ్నించుకోవాలి. పాత నిబంధన వాక్యభాగాలలోని ఆదిమ అర్థం ఆయన ప్రజలు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాత నిబంధన ద్వారా నేర్చుకోవాలని దేవుడు కోరిన ప్రారంభ దిశను సుస్థిరం చేసింది. వారి ప్రాధాన్యతలు ఏమైయుండినవి? వారు దేనిని నమ్మారు? వారి పరిస్థితులు ఏమైయుండినవి? వారి యెదుట ఉండిన పాత నిబంధన వాక్యభాగాలను వారు ఏమని అర్థం చేసుకున్నారు? మనము పాత నిబంధనను చదవవలసిన విధానమును తెలుసుకోవాలంటే, దాని ఆదిమ రచయితలు మరియు శ్రోతలుండిన ప్రపంచానికి వెనుకకు వెళ్లవలసి ఉంటుంది మరియు ఈ వివరమును మనము ఈ పరంపరలో తరువాత వచ్చు పాఠములలో నేర్చుకొనబోతున్నాము.

రెండవది, పాత నిబంధనను సరైన విధంగా అన్వయించుకోడానికి బైబిలు సంబంధమైన విశ్వాసంలో చోటుచేసుకున్న సంబంధములు మరియు వికాసముల విధములను తెలుసుకొని, పాత నిబంధనకును నేటి రోజులకును మధ్య గల కాలములను మనము జాగ్రత్తగా గమనించవలసి ఉంటుంది. మనము చూడబోతున్నట్టు, పాత నిబంధన బోధలు కాలము గడిచిన కొలది అభివృద్ధి అయ్యాయి, సముచిత పరిమాణానికి ఎదిగాయి. అది దేవుడు తన ప్రజలకు ఒక పర్యాయం ఏదో ఒక విషయాన్ని తెలియజెప్పి, ఆ తరువాత దానికి సంబంధించిన ఇతరమైన వివరాలేమియు ఎన్నడును చెప్పలేదన్నట్టు కాదు. పైపెచ్చు, పాత నిబంధనకును నేటి రోజులకును మధ్య చరిత్ర సంబంధమైన అగాధం ఉండిన కాలములో, దేవుడు ఇంకా ఎన్నో విషయాలను బయలుపరచాడు. అధికమైన ఈ ప్రత్యక్షతలో కొంత భాగం పాత నిబంధనలోనే కనబడుతుంది, మరి కొంత భాగం క్రొత్త నిబంధనలో కనబడుతుంది. కాని అన్ని సందర్భాలలోను, దూరమును పూరించడానికి మాత్రం, దేవుడు తెలియజెప్పిన ప్రతి విషయాన్ని మనము పరిగణలోనికి తీసుకొనాల్సి ఉంటుంది.

మూడవదిగా, భావి తరాలను మనస్సులో ఉంచుకొనే పాత నిబంధన వ్రాయబడింది గనుక ఈ అభిప్రాయానికి కూడా మనము సుస్థిరంగా కట్టుబడి యుండాలనేది అన్వయింపునకు సంబంధించిన సవాలైయున్నది. పౌలు చెబుతున్నట్టు, పాత నిబంధన "మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడింది." ఆధునిక లోకంలో విశ్వాసులముగా మనకున్న బాధ్యతల పట్ల మనము శ్రద్ధవహించాలని ఈ వాస్తవము కోరుతున్నది. ఈనాడు సహితం దేవుని ప్రజల అవసరతలు అనేక విషయాలలో గతంలో జీవించిన వారి అవసరతల వలెనే ఉన్నవి, కాని అవి క్రొత్తవిగాను భిన్నమైనవిగాను కూడా ఉన్నాయి. నేడు కూడా మనము పాత నిబంధనను ప్రభావవంతముగా అన్వయింపగోరుతున్నట్లయితే, మనలను గూర్చి మాత్రమే కాదు గాని దానిని మనము అన్వయించగోరువారి గూర్చి కూడా మనము ఎరిగియుండవలెను.

ఈ రోజులలో పాత నిబంధనను అన్వయించుకొనగోరుతున్న ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న సవాలును తెలుసుకున్నాము గనుక ఇప్పుడు మన దృష్టిని అన్వయింపుపై నిలుపుదాము. పాత నిబంధన ప్రపంచంలో గల బోధను మనము చరిత్ర సంబంధమైన మరియు నేటి సమకాలీన ప్రపంచమునకు మధ్యనున్న దూరము వరకు తీసుకెళ్లడానికి సాధ్యం చేయగల సంబంధములేమైయున్నవి? ఏ యే సామ్యములు దీనిని సాధ్యంచేస్తాయి?

## సంబంధములు

ఏ పుస్తకమైన ఒకరి జీవితానికి పొందికగలదై యుండాలంటే, చదువరికి మరియు పుస్తకంలోని విషయాలకు మధ్య ఏదో ఒక విధమైన సంబంధం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పుస్తకము చెప్పేదానికిని దానిని చదివేవారు అది అన్వయింపబడుతున్నదగుటకు తమ సొంత జీవితాలలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అనుభవించే దానికిని మధ్య చాలినంత సామ్యము ఏదో ఒక విధంగా ఉండాలి. మొత్తం మీద పుస్తకములన్నిటి విషయంలో ఇది నిజమేగాని ప్రత్యేకంగా పాత నిబంధన విషయంలో కూడా ఇది నిజమే. కాబట్టి, నేడు మన జీవితాలకు అది అన్వయింపబడునట్లు లేదా పొందిక గలదై యుండునట్లు చేసేవి పాత నిబంధన ప్రపంచానికిని మన ప్రపంచానికిని మధ్య ఏ యే సంబంధాలున్నాయి? అని ఈ సమయంలో మనం ప్రశ్నించుకోవాలి.

ఈ సంబంధముల జాబితాను వర్గీకరించడానికి అనేక మార్గాలున్నాయి, కాని పాత నిబంధన యొక్క ఆదిమ శ్రోతలు కలిగియుండినటువంటివే మనము కూడా కలిగియున్న మూడు విషయాల దృష్ట్యా ఆలోచించడం సహాయకరంగా ఉంటుందని నేను కనుగొన్నాను. నిర్దిష్టంగా చెప్పుకుంటే, మనకు కూడా అదే దేవుడున్నాడు, మనము అదే ప్రపంచంలో జీవిస్తున్నాము, మనము అదే విధమైన ప్రజలమైయున్నాము. ఈ మూడు విషయాలను విడమరచి విశదీకరిద్దాము, రండి.

## అదే దేవుడు

మొదటిది, మనమందరము కలిసి పాత నిబంధనను అధ్యయనము చేయుచుండగా, క్రొత్త నిబంధన క్రైస్తవుల దేవుడే మనము ఆయన గూర్చి పాత నిబంధనలో చదువుతున్న అదే దేవుడైయున్నాడనే వాస్తవమును గూర్చి మనము ఎల్లప్పుడు జాగురూకులమైయుండాలి. విశ్వసనీయులైన క్రైస్తవులు నేడు కూడా విశ్వసనీయులైన ప్రాచీన ఇశ్రాయేలీయులు ప్రభువు పుట్టక మునుపే సేవించిన అదే దేవుని ఆరాధిస్తారు, సేవిస్తారు.

మనము కూడా అదే దేవుని సేవిస్తున్నామనే వాస్తవము ముఖ్యమైన సంబంధములను స్థిరపరుస్తుంది ఎందుకనగా దేవుడు మారని లేక మార్పులేని దేవుడైయున్నాడని లేఖనములు బోధిస్తున్నాయి. ఆయన ప్రాచీన కాలములలో ఉండినట్టే ఈనాడు కూడా అదే దేవుడైయున్నాడు. ఇక్కడ మనము కొంచెం జాగ్రత్తగా ఉండాలి. దేవుడు మారని లేక మార్పులేని దేవుడైయున్నాడని బైబిలు బోధిస్తుంది, అయితే ఇది కొన్ని విధాలలో మాత్రమే నిజము. మారని లేక మార్పులేని అంటే, దేవుడు ఏమియు చేయడని అర్థం కాదు. ఆయన చలించలేనివాడని అర్థం కాదు. దానికి బదులుగా, దేవుడు మూడు విధాలుగా మార్పులేని లేక మారని దేవుడై యున్నాడని సాంప్రదాయమైన క్రైస్తవ దేవశాస్త్రము నేర్పిస్తుంది. ఆయన తన నిత్యమైన ఆలోచనలలో మారడు, తన గుణశీలములో లేదా గుణలక్షణములలో, లేక నిబంధన వాగ్దానముల విషయంలో మారడు. ఆయన పాత నిబంధన దినములలో ఉండినట్టే ఇప్పుడు కూడా అదే విధంగా ఉన్న దేవుడైయున్నాడని రూఢిగా నిశ్చయపరుస్తున్నవి, దేవుని మార్పులేనితనమును గూర్చిన ఈ విధానములను విడమర్చి విశదీకరిద్దాము, రండి.

మొదటిది, దేవుని నిత్యమైన ఆలోచన మార్పులేనిది. దేవుడు చేసిన మరియు ఆయన చేయుచున్న సకలము మారని, ఏకీకృతము చేయబడిన రూపకల్పనలోని భాగామైయున్నదని సత్యవేద గ్రంథము స్పష్టంగా బోధిస్తుంది. యెషయా 46:10లో ప్రవక్తయైన యెషయా ఇలా చెబుతున్నాడు:

> నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు,
> చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవువాటిని తెలియజేయుచున్నాను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> పూర్వకాలమునుండి నేనే యింక జరుగనివాటిని తెలియజేయుచున్నాను (యెషయా 46:10).

నిత్యమైన ఈ లక్ష్యము మరియు దశను ఈ పాఠములలో మనము ఇంకొంచెం వివరంగా అన్వేషిస్తాము, కాని ప్రస్తుతానికి, పాత నిబంధనలోగల ఆయన సంకల్పములు క్రొత్త నిబంధనలో గల ఆయన సంకల్పములతో సరిసమానంగా ఉంటాయని దేవుని యొక్క మారని నిత్యమైన ప్రణాళిక మనకు బోధిస్తుందని చెప్పుకుంటే సరిపోతుంది. మనము గమనించే ఏ భేదముతోనైనను నిమిత్తము లేకుండా, ఒకదాని స్థానంలో మరొకటి ఉంటూ లేదా, ఒక దానిని మరొకటి పరస్పరం వ్యతిరేకిస్తూ, ఈ రెండు నిబంధనలు రెండు వెవ్వేరు ప్రణాళికలను మనముందుంచవు. పైపెచ్చు, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన ఏకీకృతము చేయబడిన ఒక్క ప్రణాళిక యొక్క దశలు లేదా సోపానములైయున్నవి, మరియు ఈ ప్రణాళిక చరిత్రను మార్పులేని ఒకే ఒక్క లక్ష్యము వైపు ఎల్లప్పుడు నడిపించింది, నడిపిస్తుంది.

రెండవదిగా, దేవుడు తన లక్షణము లేదా గుణగణములలో కూడా మారని లేక మార్పులేనివాడు. తన గుణశీలమును గూర్చిన వెవ్వేరు కోణాలను వెవ్వేరు కాలములలో దేవుడు ప్రదర్శిస్తాడు మరియు ఆయన కొన్నిసార్లు కనికరము చూపిస్తాడు, మరికొన్ని సార్లు ఉగ్రత కూడా చూపిస్తాడు, కాని ఎల్లప్పుడు ఏకరీతిగా నుండు ఆయన గుణశీలము — లేదా నిత్యమైన ఆయన స్వభావము — ఎన్నడును మారదు. క్రీస్తు యొక్క నిత్యమైన స్వభావమును గూర్చి హెబ్రీ పత్రిక రచయిత హెబ్రీ 1:10-12లో ఏమంటున్నాడో గమనించండి:

> మరియు ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి, ఆకాశములు కూడ నీ చేతిపనులే. అవి నశించును గాని నీవు నిలిచియుందువు అవన్నియు వస్త్రమువలె పాతగిలును ఉత్తరీయమువలె వాటిని మడిచివేతువు అవి వస్త్రమువలె మార్చబడును గాని నీవు ఏకరీతిగానే యున్నావు నీ సంవత్సరములు తరుగవు అని చెప్పుచున్నాడు (హెబ్రీ 1:10-12).

యాకోబు 1:17 ఇలా సెలవిస్తున్నది:

> శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు (యాకోబు 1:17).

మన దేవుడు మారడు; పైపెచ్చు, ఆయన గుణశీలము ఎల్లప్పుడు ఏకరీతిగానే ఉంటుంది. దురదృష్టవశాత్తు, అనేకమంది క్రైస్తవులు నిలకడగా నిలిచియుండు దేవుని గుణశీలమును గూర్చి అనుమానిస్తున్న రోజులలో మనము జీవిస్తున్నాము. ఆయన బైబిలులో ఆదియందు ఒక విధమైన కొన్ని గుణగణములు, అటుతరువాత కాలములో మరొక విధమైన కొన్ని గుణగణములు కలిగియున్నాడన్నట్టుగా వారు ప్రవర్తిస్తుంటారు. యెహోషువ యెరికో యొద్ద చేసిన యుద్ధమును గూర్చి నేను ఆరేళ్ల ప్రాయంలో ఉన్నప్పుడు ఆదివారపు పాఠశాలలో మా ఉపాధ్యాయురాలు చెబుతుంటే విన్నట్టు నాకు జ్ఞాపకమున్నది. కథంతా చెప్పడం ముగిసిన తరువాత, ఆమె గదిలో ఉన్న మమ్ములనందరిని

సంబోధిస్తూ, "పిల్లలారా, దేవుడు పాత నిబంధనలో చాలా అల్పమైన బుద్ధిగలవాడై యుండెను" అని అన్నది. ఆ సమయంలో పిల్లలు చనిపోవాలని కూడా ఆయన కోరాడు. కాని దేవుడు ఇప్పుడు మారిపోయాడు. క్రొత్త నిబంధనలో ఆయన ప్రతి ఒక్కరిని ప్రేమిస్తున్నాడు. మీరు పాత నిబంధన కాలములోగాక, క్రొత్త నిబంధన కాలములో జీవించడం మీకందరికీ సంతోషంగా లేదా?" సహజంగానే, ఈ విషయంలో మనకందరికీ చాలా సంతోషం. యెరికో పట్టణములోని పిల్లలు చంపబడినట్లుగా చంపబడవలెనని మనలో ఏ ఒక్కరమైనను కోరుకొనము.

ఆదివారపు పాఠశాలలోని మా పంతులమ్మ ఉద్దేశం మంచిదే కాని, ఆమె గొప్ప పొరపాటు చేసింది. పాత నిబంధన కాలము నుండి కూడా దేవుని గుణశీలము మారలేదు. పైపెచ్చు, ఆయన పాత నిబంధనలో ఎంత గొప్ప న్యాయాధిపతియై యుండెనో క్రొత్త నిబంధనలో కూడా అంతే గొప్ప న్యాయాధిపతియై యున్నాడు. పాత నిబంధనలో ఆయన ఎంత ప్రేమగలవాడై యుండెనో, క్రొత్త నిబంధనలో కూడా అంతే ప్రేమగలవాడై యున్నాడు. దేవుని గుణశీలము ఎల్లప్పుడు ఒకే విధంగా ఉండింది, మరియు అది సరిగ్గా ఇప్పుడున్నట్టే ఉంటుంది. ఆయన మార్పులేనివాడు.

పాత నిబంధన నేటి మన జీవితములకు పొందికగలదై యున్నదని నమ్మడానికి మారని దేవుని గుణగణములు కూడా మనకొక హేతువును చూపిస్తున్నాయి. పైపైన గమనిస్తే పాత నిబంధనలోని దేవుని అనేక బాహ్య చర్యలు క్రొత్త నిబంధనలోని చర్యలకు చాలా భిన్నమైనవిగా ఉన్నట్టు కనబడుట వాస్తవమై యున్నప్పటికిని, దేవుని గుణశీలము ఎన్నడును మారలేదని లేఖనముల బోధతో మనము ధృవీకరించవలెను. పాత నిబంధనలో ఆయన చేసిన ప్రతి కార్యము ఆయన గుణశీలమును ప్రతిబింబించినది, మరియు ఆయన గుణశీలము యిసుమంతైనా మారలేదు గనుక, క్రొత్త నిబంధన కాలములోని ఆయన కార్యములు కూడా నిత్యమైన ఆయన స్వభావంతో సామరస్యంగలవై యున్నవని మనము నమ్మకముతో కూడిన ధైర్యముగలవారమై యుండవచ్చు. పాత నిబంధన విశ్వాసులు మరియు క్రొత్త నిబంధన విశ్వాసులు అవే గుణగణములున్న ఒకే దేవుని కలిగియున్నట్లయితే, దేవుడు పాత నిబంధన విశ్వాసులతో కలిగియుండిన సంబంధం మరియు ఆయన క్రొత్త నిబంధన విశ్వాసులతో కలిగియుంటున్న సంబంధం మధ్య గల సారూప్యతలను చూడగలమని మనము ఆశించవచ్చు. ఈ సారూప్యతలు పాత నిబంధనను మన జీవితములకు పొందికగలదానిగా చేస్తున్నాయి.

మూడవదిగా, బైబిలు యందంతటను దేవుడు తన నిబంధన వాగ్దానములలో కూడా మారనివాడై యున్నాడు. ఆయన తన ప్రజలకు ఏమైయుండుననియు, ఏమేమి చేయుననియు దేవుడు చేసిన ప్రతి నిబంధన వాగ్దానమును ఆయన అవశ్యముగా నెరవేరుస్తాడు. ఈ సందర్భములో కూడా మనము కొంచెం జాగ్రత్తగా ఉండవలెను. అనేక పర్యాయాలు లేఖనములలో దేవుడు బెదిరిస్తుంటాడు, మరియు ప్రజలకు ఆయన జరిగించని ఈ యా విషయాలను అనుగ్రహిస్తుంటాడు. కాని ఆ బెదిరింపులు మరియు ఇలా అనుగ్రహించే విషయాలు నిబంధన వాగ్దానములు కావు. ఆయన చేస్తానని ప్రమాణం చేసిన విషయాలు నిబంధన వాగ్దానములైయున్నవి, మరియు ఈ నిబంధన ప్రమాణాలు నమ్మదగినవి. హెబ్రీ 6:17-18లో ఇలా వ్రాయబడియున్నది:

> ఈ విధముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైనదని ఆ వాగ్దానమునకు వారసులైనవారికి మరి నిశ్చయముగా కనుపరచవలెనని ఉద్దేశించినవాడై . . . ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను (హెబ్రీ 6:17-18).

దేవుడు తన నిబంధనల విషయంలో మారడు. ఆది 9:16లో, ఆయన ఆకాశములో ధనుస్సును చూచినప్పుడెల్లా ఆయన నోవాహుతో చేసిన తన నిత్య నిబంధనను జ్ఞాపకం చేసుకొనుననియు, గనుక ఇక ఎన్నడైనను లోకమును వరద చేత నాశనము చేయడనియు దేవుడు వాగ్దానం చేశాడు. ఆయన అబ్రాహాముతో చేసిన నిబంధన నిత్యమైన నిబంధనగా ఉండునని దేవుడు ఆదికాండము 17వ అధ్యాయంలో మూడుసార్లు వాగ్దానం చేశాడు, ఇశ్రాయేలుకు వాగ్దాన దేశమును అనుగ్రహించునని దేవుడు మన పితరులకిచ్చిన అంతమైన నిబంధనను దావీదు 1 దిన. 16:15-18లో స్మరణకు తెచ్చుచున్నాడు. 2 సమూ. 23:5లో, ఇశ్రాయేలు సింహాసనముపై ఆసీనులు కావాలని అతని వంశవృక్షపు స్వాధికార ఆపేక్ష విషయమై దేవుడు అతనితో నిత్య నిబంధన చేశాడని దావీదు పేర్కొంటున్నాడు. ఇశ్రాయేలు, యూదా మరియు దావీదు ఇంటివారి వైఫల్యములు దేశబహిష్కరణకు కారణమైనప్పటికిని, దేవుడు వారితో చేసిన తన నిబంధనను ఎల్లప్పుడు నిలబెట్టుకున్నాడు. యెహె. 16:59-60లో ఇలా వ్రాయబడియున్నది:

> ప్రభువైన యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు: చేసిన నిబంధనను భంగము చేయవలెనని ప్రమాణమును తృణీకరించుదానా, నీవు చేసినట్టే నేను నీకు చేయబోవుచున్నాను. నీ యౌవన దినములయందు నేను నీతో చేసిన నిబంధనను జ్ఞాపకమునకు తెచ్చుకొని యొక నిత్య నిబంధనను నీతో చేసి దాని స్థిరపరతును (యెహె. 16:59-60).

ఆయన చేసిన వాగ్దానములలో దేవుడు కొన్నింటిని క్రొత్త నిబంధనలో మర్చిపోయాడన్నట్టు లేక పక్కనబెట్టేశాడన్నట్టు అప్పుడప్పుడు కనబడుతుందని మనము ఒప్పుకోనాల్సి ఉంటుంది. కాని వాస్తవము ఇలా ఉన్నది — దేవుడు మారడని జ్ఞాపకముంచుకొంటూ, మనము లేఖనములను సరిగా అర్థం చేసుకొనినప్పుడు, ప్రతి వాగ్దాన నిబంధన నెరవేరింది లేదా నెరవేరుతుందని మనము తెలుసుకుంటాము. ఈ కారణాన్నిబట్టే, క్రొత్త నిబంధన యుగంలో క్రీస్తు అనుచరులమైయున్న మనము పాత నిబంధన మనకు ప్రయోజనకరమైన విధములుగా అన్వయించుకొనబడవచ్చునని మనము నమ్మడానికి సహేతుకమున్నది. దేవుడు పాత నిబంధన విశ్వాసులకు అనేక వాగ్దానాలు చేశాడు, మరియు ఆయన ఆ వాగ్దానములను క్రొత్త నిబంధనలో పాటిస్తున్నాడు అని మనము నిశ్చయపరచుకొనవచ్చు.

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనకు మారని ఒకే దేవుడున్నాడనే వాస్తవం చేత అవి రెండును ఒక దానితో మరొకటి ముడిపడి యున్నవని మనము తెలుసుకున్నాము, గనుక ఇప్పుడు మనము అదే లోకంలో జీవిస్తున్నామనే వాస్తవాన్నిబట్టి, పాత నిబంధన విశ్వాసమునకును నేటి క్రైస్తవ విశ్వాసమునకును మధ్య గల రెండవ సంబంధమును గూర్చి తెలుసుకుందాము.

## అదే లోకము

ఒక్క మాటలో చెప్పుకుంటే, పాత నిబంధన నీవూ నేనూ ఈనాడు జీవిస్తున్న అదే లోకములో నుండి పుట్టుకొస్తూ అదే లోకాన్ని వర్ణిస్తుంది. పాత నిబంధన విశ్వాసుల విశ్వాసం మరొక జగత్తులో పుట్టిపెరగలేదు. అది ఈ భూగ్రహంపైనే అభివృద్ధి చెందినది, గనుక మనము దానితో కూడా అందరికి సంబంధించిన చరిత్రను మరియు కొన్ని పరిస్థితులను పంచుకొనుచున్నాము. ఈ వాస్తవాలు మన క్రొత్త

నిబంధన విశ్వాసమునకును పాత నిబంధన విశ్వాసమునకును మధ్య గల కనీసం రెండు సంబంధములనైనా మనకు చూపిస్తాయి. మొదటిది, ఈ రోజులలో మనము అనుభవిస్తున్న అనేక అనుభవాల వెనుకనున్న నేపథ్యముల వివరములను పాత నిబంధన సమకూర్చుతుంది. రెండవది, ఈ రోజులలో మనము అనుభవిస్తున్న అనేక అనుభవాలకు సమాంతరముగా నున్న పరిస్థితులను పాత నిబంధన వర్ణిస్తుంది. విశ్వాస సంబంధమైన మన అనుభవాలతో పొందికగల చారిత్రక నేపథ్యములను పాత నిబంధన సమకూర్చుతుంది అని చెప్పడంలో గల భావమేమిటో అన్వేషిద్దాము, రండి.

క్రొత్త నిబంధన కాలములోని సంఘటనలు మరియు ఉపదేశములకు నేపథ్యములుగా నిలుస్తున్న లెక్కలేనన్ని సంఘటనలు మరియు ఉపదేశములను పాత నిబంధన నివేదించడమనేది దానిని గూర్చి అత్యంత స్పష్టంగా ఇంకా చెప్పుకోదగిన విశేషతలలో ఒకటైయున్నది. పాత నిబంధన సంఘటనలు ఏదో శూన్యములో చోటుచేసుకోలేదు. అవి కట్టుకథలు కావు. అవి వాస్తవమైన చరిత్రలో సంభవించాయి, మరియు వాటిలో అనేకం లోకంపై చెరిపివేయబడక నిరంతరము నిలిచియుండు ముద్రలు వేశాయి.

ఉదాహరణకు, నిర్గమకాండములో ఇశ్రాయేలీయులకు ఇయ్యబడిన పది ఆజ్ఞలు క్రొత్త నిబంధన యొక్క నైతిక ఉపదేశములకు అత్యావశ్యకమైన నేపథ్యమును సమకూర్చాయి. అదే విధంగా, దేవుని ప్రజల శాశ్వతమైన వంశావళికి ముఖ్యునిగా దేవుడు దావీదును ఎన్నుకొనుట, దావీదు యొక్క గొప్ప కుమారునిగా నిలిచియున్నా యేసు యొక్క పూర్వీకులకు చారిత్రక నేపథ్యమును సమకూర్చుతుంది. ఇశ్రాయేలీయుల పరదేశ ప్రవాసమును గూర్చిన చారిత్రక వాస్తవము చెరలో నున్నవారిని విడిపించడానికి ఆయన వచ్చాడని యేసు ప్రకటించిన విషయాలకు నేపథ్యమును సమకూర్చుతుంది. వీటిలోను మరియు ఇతరమైన లెక్కలేనన్ని విధములుగాను, పాత నిబంధన సమకూర్చుతున్న చారిత్రక నేపథ్యమును బట్టి క్రొత్త నిబంధన యుగములో జీవించడానికి అది పొందికగలదైయున్నది.

రెండవదిగా, పాత నిబంధనలోని సంఘటనలు నేటి క్రైస్తవ విశ్వాసమునకు సమాంతరములై యుండుటనుబట్టి కూడా పాత నిబంధన పొందికగలదైయున్నది. "చరిత్ర దానికదే పునరావృతమవుతుంది" అనే నానుడి మనకందరికీ తెలిసిందే, మరియు అనేక సంఘటనలు గతంలో సంభవించిన ఇతర సంఘటనల వలెనే కనబడుతున్నాయనే విషయాన్ని మనము అర్థం చేసుకుంటున్నాము.

పాత నిబంధన విశ్వాసుల వలెనే, దేవుని చేత సృజింపబడినదే, కాని పతనమైన లోకంలో మనము నివసిస్తున్నాము. పాత నిబంధన విశ్వాసులు ఇతర ప్రజలు మరియు దురాత్మల శక్తుల నుండి వ్యతిరేకతను ఎదుర్కొన్నారు, మరియు అదే విధమైన వ్యతిరేకతను ఈనాడు మనము కూడా ఎదుర్కొంటాము. వీటన్నిటిని జయించడానికి వారు దేవుని సహాయముపై ఆధారపడ్డారు; మనము కూడా ఆయన సహాయముపైనే ఆధారపడుతున్నాము. పాత నిబంధన ప్రపంచం మరియు నేడు మనముంటున్న ప్రపంచం మధ్య నున్న సమాంతరములు విస్తృతమైనవైయున్నవి. పైపై అసమానతలకు ఆవల చూశామంటే, చాలా వరకు అనేక రీతులలో పాత నిబంధన గ్రంథకర్తలు మరియు వారి శ్రోతలుండిన వాటి వలెనే ఉన్నట్టువంటి పరిస్థితులలో మనము నివసిస్తున్నామని మనము తెలుసుకొనగలము.

మూడవదిగా, మనము కూడా నేడు అదే విధమైన ప్రజలతో వ్యవహరిస్తున్నామనే వాస్తవమునుబట్టి కూడా పాత నిబంధన మరియు ఈ రోజులకు మధ్య గల సంబంధమును మనము కనుగొనవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అదే విధమైన ప్రజలు

పాత నిబంధనకు సంబంధించిన ప్రాచీన ప్రజలకును ఆధునిక ప్రజలకును మధ్య పైపై వ్యత్యాసములు చాలా ఉన్నప్పటికిని, పాత నిబంధన కాలములో జీవించిన ప్రజలతో మనలను జోడించు ప్రాథమిక కొనసాగింపులు కూడా ఉన్నాయి. మనము కూడా అదే విధమైన ప్రజలమైయున్నామని చెప్పడానికి కనీసం మూడు మార్గాలున్నాయి. సకల మానవులు దేవుని పోలికలో ఉన్నారు; మనమందరమును పాపములోనికి పతనమయ్యాము; దేవునితో నిబంధన సంబంధంగలవారు మరియు దేవునితో నిబంధన సంబంధం లేనివారని మానవులు విభజింపబడియున్నారు.

మొదటిది, మానవులంతా ఎప్పుడు లేదా ఎక్కడ నివసిస్తున్నారనే దానితో నిమిత్తము లేకుండా, వారు దేవుని పోలికెగలవారై యున్నారు. ఈ విషయం పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన యందంతటను స్పష్టంగా బోధింపబడియున్నది. ఆది. 1:27లో ఇలా వ్రాయబడియున్నది:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను (ఆది. 1:27).

అంతమాత్రమేగాక, ఆది. 9:6లో, పాపము మానవజాతిని దుర్నీతిమయం చేసిన తరువాత కూడా, మానవులు యింకను దేవుని స్వరూపములోనే ఉన్నారనే విషయాన్ని మనము చూస్తాము. అక్కడ ఇలా చదువుతాము:

> నరుని రక్తము చిందించు వాని రక్తము నరుని వలననే చిందింపబడును, ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను (ఆది. 9:6).

దీనిని మించి, సకల మానవులు దేవుని పోలికలో ఉన్నారని కూడా క్రొత్త నిబంధన ధృవీకరిస్తున్నది. యాకోబు 3:9లో ఇలా వ్రాయబడియున్నది:

> దీనితో తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికెగా పుట్టిన మనుష్యులను శపింతుము (యాకోబు 3:9).

1 కొరింథీ 11:7లో ఇలా వ్రాయబడియున్నది:

> పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునైయున్నాడు (1 కొరింథీ 11:7).

దేవుని పోలికలో ఉండుట అనగా అర్థమేమిటో మనము తరువాత పాఠములో మరి ఎక్కువగా నేర్చుకొనబోతున్నాము, అయినప్పటికిని, ఒకరిలో ఒక పరిమాణములోను మరొకరిలో మరొక పరిమాణములోను ఉన్న గుణలక్షణాలు సార్వత్రికమైనవి కాకపోయినా, మానవులందరికి సంబంధించినవి ఎన్నో ఉన్నాయని చెప్పుకొనడం ఇప్పటికి సరిపోతుంది. గతంలో, మానవులు వివేక విశిష్టమైనవారైయున్నారు, మనకు భాషాప్రయుక్తమైన సామర్థ్యాలున్నాయి, మనము నీతి మరియు భక్తి గల జీవులమైయున్నామనే వాస్తవంపై సంఘం దాని దృష్టిని కేంద్రీకరించింది.

బైబిలు సంబంధమైన ఈ దృష్టికోణంలో, పాత నిబంధన కాలంనాటి మనుష్యులకును నేటి ఆధునిక మనుష్యులకును మధ్య గల వ్యత్యాసములను గూర్చి అతిశయోక్తులు పలుకకుండునట్లు

మనము తగు జాగ్రత్తపరులమై యుండాలనే హెచ్చరిక ఉన్నట్టు మనము తెలుసుకొనవచ్చు. పైపై చూపుల వెనక, ఈ రోజులలో జీవిస్తున్న మనము ప్రాచీన ప్రజల కంటె ఎంతో భిన్నమైనవారము కాదు. మనము సరిగ్గా వారి వలెనే లేకపోయినప్పటికిని, మన జీవితాలలో పెత్తనం చోటుచేసుకొనే వివేక విశిష్టమైన, భాషాపరమైన మరియు నైతిక లక్షణాలు వారిలో కూడా ఉండినవని మనము భావించవచ్చు. ఈ కారణాలనుబట్టి, పాత నిబంధన నేడు కూడా సఫలీకృతంగా అన్వయింపబడవచ్చుననుటకు మనము మరి ఎక్కువ నమ్మకముగలవారమై యుండవచ్చు. పాత నిబంధన గ్రంథకర్తలు మరియు అది వ్రాయబడిన శ్రోతలు మనమున్నట్టుగానే దేవుని పోలికలో ఉండిరి.

రెండవదిగా, సకల మానవులు పాపము చేత పతనమయ్యారు గనుక మనము పాత నిబంధన కాలమునాటి ప్రజల వంటివారమైయున్నాము. రోమా 3:12లో వ్రాయబడినట్లు పౌలు చెప్పిన మాటలు మనకందరికి సుపరిచితమే.

> అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి; మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు (రోమా 3:12).

సకల మానవులు పాపంచేశారనియు, తత్ఫలితంగా దేవుని మహిమను పొందలేకపోయారనియు అపొస్తలుడు స్పష్టంగా చెప్పాడు. ఇది కేవలము క్రొత్త నిబంధన బోధ మాత్రమే కాదు — సొలొమోను కూడా దేవాలయ ప్రతిష్ట సమయంలో అతిముఖ్యంగా 1 రాజులు 8:46లో ఇదే విషయాన్ని చెప్పాడు:

> పాపము చేయనివాడు ఒకడును లేడు (1 రాజులు 8:46).

పాత నిబంధన కాలమునాటి ప్రజలు మరియు నేడున్న మనము కూడా పడిపోయిన దేవుని స్వరూపములకు గల సామాన్య లక్షణమును పంచుకొనుచున్నాము, గనుక దేవుని నుండి దూరమై పాపము చేయుటకుగల పాత నిబంధన ప్రజల ప్రవృత్తిని అవగాహన చేసుకొనడం మనకు కష్టమైన పని కాదు. పాత నిబంధన గ్రంథకర్తలు ఎందుకు వారి దృష్టిని ఎక్కువగా పాపము మరియు సంబంధిత దుర్నీతిపై కేంద్రీకరించారో అర్థం చేసుకొనడం మనకు కష్టం కాదు. పాత నిబంధన యొక్క ఆదిమ గ్రహీతల వలెనే మనము కూడా పాపులమనే విషయం మనకు తెలుసు, గనుక మనము పాత నిబంధనతో ఈ స్థాయిలో సంబంధం ముడిపెట్టుకొంటున్నాము. పాపుల విమోచనపై క్రొత్త నిబంధన దాని దృష్టిని కేంద్రీకరిస్తున్నట్టే, పాత నిబంధన కూడా కేంద్రీకరించుచున్నది. పాత నిబంధన కాలమునాటి పాపిష్టులైన ప్రజలకు దేవుడు ఏమని సెలవిచ్చాడో, అదే ఈ రోజులలో జీవిస్తున్న పాపులమైన మనకు కూడా సరైన పొందికగలదై యున్నది.

మూడవదిగా, మానవజాతి పాపములో పతనమైనప్పటి నుండి, వారు దేవునితో కలిగియున్న సంబంధం ప్రకారం మానవులు గుంపులుగా విభజింపబడినారనే విషయం ఎల్లప్పుడు ఉన్నది. సీనాయి పర్వతముపై, దేవుడు ఇశ్రాయేలుతో కలిగియుండిన తన ప్రత్యేకమైన నిబంధన సంబంధమును గూర్చి నిర్గమ 19:6లో ఇలా మాటలాడాడని నీవు జ్ఞాపకానికి తెచ్చుకొనవచ్చు.

> . . . మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను, పరిశుద్ధమైన జనముగాను ఉందురు (నిర్గమ 19:6).

1 పేతురు 2:9లో అపొస్తలుడైన పేతురు ఈ వాక్యభాగాన్ని ఉల్లేఖించి చెప్పాడు కాని దానిని క్రొత్త నిబంధన సంఘానికి అన్వయించాడు. ఆయన ఇలా వ్రాస్తున్నాడు:

> అయితే మీరు . . . ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు (1 పేతురు 2:9).

పాత నిబంధనలోని దేవుని ప్రజలకును, క్రొత్త నిబంధనలో నున్న వారికిని మధ్య భేదములున్నప్పటికిని, సంబంధమును జోడించు నిలకడైన క్రమము యింకను ఒకటున్నది. మానవాళి దేవునితో కలిగియుండు సంబంధమును అనుసరించి యింకా విభాగింపబడియున్నది.

మానవాళి విభజనలను అనేక విధాలుగా వర్ణించవచ్చు. బైబిలుయందంతటను దేవుడు భేదములను బట్టి మూడు గుంపులను వెవ్వేరుగా గుర్తిస్తున్నాడని గమనించడం సహాయకరంగా ఉంటుంది: మొదటిది, వారి దేవునితో గల నిబంధనకు వెలుపల ఉన్నారు గనుక వారు నశించియున్నారు; రెండవది, వారు దేవునితో నిబంధనగలవారై యున్నప్పటికిని వారు నశించియున్నారు ఎందుకనగా వారి పాపముల నుండి వారు రక్షింపబడలేదు; మూడవది, వారు దేవునితో నిబంధనగలవారై, వారి విశ్వాసమునుబట్టి నీతిమంతులుగా తీర్చబడిన నిత్యత్వమునకై రక్షింపబడ్డారు. ఈ మూడు గుంపులకు సంబంధించినవారు పాత నిబంధన కాలములో ఉండిరి మరియు ఈనాడు క్రొత్త నిబంధన కాలములో కూడా ఉన్నారు. ఈ సమాంతరముల మూలాన, పాత నిబంధన ఈనాడు మనకు పొందికగలదై యుండవలెనని మనము ఆశించడం సరైనదే. మానవ జాతి పాత నిబంధన కాలములో వలెనే ఈ రోజులలో కూడా విభాగింపబడియున్నది. తత్ఫలితంగా, దేవుడు ఇశ్రాయేలీయులతో సెలవిచ్చినదంతయు నేడు మనకు వర్తిస్తుంది.

కాబట్టి, పాత నిబంధనను నేడు మనము అన్వయించు కొనునప్పుడు, మనకును పాత నిబంధనకును మధ్య గల సంబంధమునకు సంబంధించినవి కనీసం మూడు జోడింపుల క్రమములున్నాయని మనము జ్ఞాపకముంచుకొనవలెను: మనము అదే దేవుని, అదే లోకములో, అదే విధమైన ప్రజలవలె సేవిస్తున్నాము.

అదే దేవుడు, అదే లోకం, మరియు అదే ప్రజలు మనలను పాత నిబంధనతో ఎలా జోడిస్తున్నారో మనము తెలుసుకున్నాము, గనుక పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనకు మధ్య చోటుచేసుకున్న పరిణామములపై కూడా మన మనస్సులను కేంద్రీకరించాలి.

## పరిణామములు

ఆ అంశాన్ని మనము అనేక విధాలుగా చూడవచ్చు, కాని సంబంధములను కలుపుతున్న మూడు క్రమముల చేత స్థాపింపబడిన నమూనాను మనము మామూలుగా అనుసరిస్తాము. యుగముల సంబంధమైన, సంస్కృతి సంబంధమైన, మరియు వ్యక్తిగతమైన పరిణామములు ఎలా చోటుచేసుకున్నాయో మనము చూస్తాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## యుగముల సంబంధమైన

మొదటిదిగా, పాత నిబంధనలోనైతేనేమి మరియు క్రొత్త నిబంధనలోనైతేనేమి మనము మారని లేదా మార్పులేని అదే దేవునితో వ్యవహరిస్తున్నామని మనకు తెలిసియున్నప్పటికిని, దేవుడు తనను తాను యుగాలలో బయలుపరచుకున్నాడని మనము అనివార్యంగా తెలుసుకొనాల్సిన అవసరమున్నది. బైబిలు సంబంధమైన చరిత్ర, రక్షణ చరిత్ర దేవుని చేత నియుక్తము చేయబడిన ముగింపునకు చేరువగుచుండగా, దేవుడు తన ప్రజలకు తననుతాను క్రమక్రమంగా, అంచెలంచెలుగా బయలుపరచుకొనిన విధానమును గూర్చిన ఒక సుదీర్ఘమైన కథనమైయున్నది. దేవుని గూర్చి నోవహు కంటే ఎక్కువ అబ్రాహాము ఎరిగియుండెనని మనము దీనిని సామాన్యంగా చెప్పుకొనవచ్చు. అబ్రాహాము కంటె ఎక్కువ మోషే ఎరిగియుండెను; మోషే కంటె ఎక్కువ దావీదు ఎరిగియుండెను; మరియు దేవుడు క్రొత్త నిబంధన విశ్వాసులకు ఎన్నడు లేనంత ఎక్కువగా బయలుపరచాడు. ఈ విషయాన్ని హెబ్రీ 1:1-2లో ఈ పత్రిక రచయిత ఇలా ఉద్ఘాటించాడు:

> పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను (హెబ్రీ 1:1-2).

దురదృష్టవశాత్తు, మనము పాత నిబంధనను ఈనాటి మన జీవితములకు అన్వయించుకొనుచుండగా చేయవలసియున్న యుగాల సంబంధమైన ఆలోచనలను గూర్చి ఎంతో గందరగోళం నెలకొనియున్న రోజులలో జీవిస్తున్నాము. పాత నిబంధన మనకు వర్తిస్తుందని అనేకమంది క్రైస్తవులు సరిగా నమ్ముతున్నారు, కాని పాత నిబంధన సందేశాన్ని ఈనాటి యుగానికి అన్వయించునప్పుడు వారు వెవ్వేరు విధానాలను అనుసరిస్తున్నారు. ఈ విషయాలలో అనేక వైవిధ్యాలున్నప్పటికిని, ముఖ్యమైన మూడు ధోరణులను గూర్చి ఆలోచించడం సహాయకరంగా ఉంటుంది.

ఈ వర్ణమాలకు ఒక ప్రక్కన బైబిలు సంబంధమైన విశ్వాసము విషయమై ముక్కలు ముక్కలుగా విభాగింపబడినట్టున్న దృక్పథమునకు ప్రోత్సాహకమిచ్చునవి అనేక తీవ్రమైన స్థితిగతులున్నవి. ఈ క్రైస్తవులు లేఖనములను గూర్చిన వివ్విధములైన యుగాల మధ్య గల వ్యత్యాసములను నొక్కివక్కాణిస్తారు. వాస్తవానికి, వారు ఆధునిక విశ్వాసులకు క్రొత్త నిబంధనలో పునరావృత్తమైన పాత నిబంధనలోని ఈ విషయాలను మాత్రమే అన్వయించుటకు సముఖమైయుండు పాత నిబంధన యుగమునకును నేటి యుగమునకును మధ్య గల తేడాలపై వారు తమ దృష్టిని ఎక్కువగా కేంద్రీకరిస్తారు. ఏదైనా ఒక పాత నిబంధన బోధ లేక అభ్యాసమును గూర్చి క్రొత్త నిబంధన వ్యాఖ్యానించనంత వరకు, పాత నిబంధన వర్తించదని ఈ క్రైస్తవులు భావిస్తారు.

వర్ణమాలకు మరొక ప్రక్కన, బైబిలు సంబంధమైన విశ్వాసము విషయమై నిస్సారమైన దృక్పథమునకు ప్రోత్సాహకమిచ్చునవి అనేక తీవ్రమైన స్థితిగతులున్నవి. ఈ దృక్పథం గల క్రైస్తవులు లేఖనముల వెవ్వేరు యుగాల మధ్య ఒకే రీతిలో నిలకడగా నిలిచిపోయిన విషయాలపై తమ దృష్టిని కేంద్రీకరిస్తారు. వాస్తవానికి, పాత నిబంధన బోధ లేదా అభ్యాసమును గూర్చి క్రొత్త నిబంధన వ్యాఖ్యానించనంత వరకు, పాత నిబంధనను సాధ్యమైనంత దగ్గరగా అనుసరించుచుండవలెనని ఈ

క్రైస్తవులు అనుకొనునంతగా పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన ఏకీకృతమైయున్నవని వారు పరిగణిస్తారు.

ఈ పాఠములలో, బైబిలు సంబంధమైన చరిత్ర ఏకీకృతము చేయబడినదనియు, అది అభివృద్ధి చెందుచున్నదనియు పరిగణించే లేఖనముల సంబంధమైన యుగముల విధానమును అనుసరించడం ద్వారా మనము ఈ రెండు తీవ్రమైన స్థితిగతులకు దూరంగా ఉంటాము. ఒకే విధంగా నిలిచియున్న మరియు బైబిలు చరిత్ర యందంతటను మారిన విషయాలపై మన దృష్టికోణం దాని సావధానమును సమానంగా కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తుంది. పాత నిబంధన అంతయు మొత్తంగా మనకు పొందికగలదై యున్నదని ఎంచుతూ, పాత నిబంధన యొక్క ప్రతి కోణం అభివృద్ధి చెందినదని కూడా భావిస్తాము. పాత నిబంధనలోని ఏ విషయమైనను మనకు వర్తించదనిగాని లేదా పొందికలేనిదనిగాని మనము ఎంచము, సరికదా దేవుడు క్రొత్త నిబంధనలో బయలుపర్చిన విషయాలను గూర్చి ఆలోచించకుండా పాత నిబంధన బోధలలో దేనినైనను అన్వయించము. దానికి బదులుగా, పాత నిబంధన బోధలన్నీ క్రొత్త నిబంధన బోధలతో పోల్చబడుచు, యుగాల సంబంధమైన సర్దుబాటునకు గురికావలెను. అనగా, పాత నిబంధన అంతయు మనకు పొందికగలదై యున్నది మరియు అధికారముగలదై యున్నదని అభివృద్ధికి సంబంధించిన నమూనా బోధిస్తున్నది, కాని పాత నిబంధన అంతయు క్రొత్త నిబంధన దృష్ట్యా అన్వయింపబడవలెనని కూడా ఒక్క మాటలో చెప్పుకొనవచ్చు.

అభివృద్ధి సంబంధమైన ఈ నమూనా అపొస్తలుడైన పౌలు రక్షణను గూర్చిన చరిత్రకు అన్వయించిన సాదృశ్యమును అనుసరిస్తుంది. గలతీ 3:24లో, బైబిలు సంబంధమైన చరిత్ర దశలను ఒక బిడ్డ ఎదుగుదలలోని దశలకు పోలుస్తూ వాటిని గూర్చి ఆయన చెప్పాడు.

> **క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను (గలతీ 3:24).**

పాత నిబంధన విశ్వాసము చిన్న బిడ్డలకు ఇవ్వబడు ఆదేశముల వంటిదై యుండినది; క్రొత్త నిబంధన విశ్వాసము పెరిగి పెద్దవాడైన వారసునికి ఇవ్వబడిన ఆదేశముల వంటిదై యున్నది.

బైబిలు సంబంధమైన విశ్వాసము యొక్క అభివృద్ధిని వర్ణించడానికి పౌలు ప్రయోగించిన ఈ సాదృశ్యమును గూర్చి ఒక్క నిమిషమాలోచించండి. సామాన్యంగా, మనము చిన్న పిల్లలకు కొన్ని సముచితమైన నియమములు చెబుతుంటాము. “వీదిలోనికి వెళ్లవద్దు. స్టవ్ ను తాకవద్దు.” కాని ఈ పిల్లలే పెరిగి పెద్దవారైనప్పుడు, ఇకమీదట వీరు వీధులలోనికి వెళ్లకుండా ఉండాలనిగాని, స్టవ్ ను తాకకూడదనిగాని మనము ఆశించము. ఎంతైనా, వారిప్పుడు పెద్దవారయ్యారు కదా. కాని ఈ పెద్దలే బాల్యములోని నియమములు బోధించాలను ఉద్దేశంతో రూపొందింపబడినవను జ్ఞానమును జ్ఞాపకముంచుకోవాలని ఆశిస్తాము. రోడ్లు మరియు స్టవ్వులు అపాయకరమైనవి గనుక తగు జాగ్రత్తతో మెలుగుచుండవలెనని ఈ పెద్దలు జ్ఞాపకముంచుకోవాలని మనము ఆశిస్తాము. పెరిగి పెద్దవాడైనవాడు రెండేళ్ల చిన్న బిడ్డ వలెనే అదే నియమములను అదే విధంగా పాటించాలనుకొనడం, బుద్ధిహీనత అవుతుంది. కాని అదే రెండేళ్ల పాపాయి నియమముల వెనుక ఉండిన జ్ఞానమును మర్చిపోవడం కూడా అంతే బుద్ధిహీనత అవుతుంది.

మనము ఈ పాఠములలో చూడబోతున్నట్టు, బైబిలు సంబంధమైన విశ్వాసం విషయంలో కూడా ఇది ఎంతో నిజమైయున్నది. అనేక విధాలుగా, పాత నిబంధన ఒక చిన్న బిడ్డకు ఇవ్వబడిన నియమములను పోలియున్నది. పాత నిబంధన దినములలోని ఇశ్రాయేలు ప్రజలు ఆత్మ సంబంధమైన పరిస్థితికి అది సముచితంగా రూపొందింపబడింది. క్రొత్త నిబంధన విశ్వాసులు బుద్ధిహీనమైన రెండు దశలలో వెళ్లవచ్చు. మొదటిగా, మనమే పాత నిబంధన రోజులలో జీవిస్తున్నామన్నట్టుగా పాత నిబంధన దినముల వైపు వెళ్లి, పాత నిబంధన విశ్వాసమును పోలియుండుటకు ప్రయత్నించే అవకాశమున్నది. కాని అలా చేసినట్లయితే, క్రీస్తును మరియు ఆయన చేసిన గొప్ప రక్షణ కార్యమును కాదనేవారమవుతాము. రెండవదిగా, మనమిప్పుడు క్రొత్త నిబంధన విశ్వాసులమయ్యాము గనుక పాత నిబంధనకు మనకు ఇకమీదట ఎలాంటి సంబంధమే లేదని చెప్పడానికి మనము శోధింపబడే అవకాశమున్నది. అయితే, ఇది కూడా తప్పే. మన క్రైస్తవ విశ్వాసమును గూర్చి బోధింపబడగల విషయం పాత నిబంధనలో ఎంతో ఉన్నది. పాత నిబంధన యొక్క అధికారము విషయమై మనము హర్షిస్తూ దానికి లోబడవలెనని బైబిలు సంబంధమైన విశ్వాసమును గూర్చిన అభివృద్ధి సంబంధమైన నమూనా మనకు బోధిస్తుంది, అయితే అది యుగాల నెరవేర్పు తమపై దిగివచ్చినవారి వలె మనము ఈ పని చేయవలెను.

## సంస్కృతి సంబంధమైన

రెండవదిగా, ఈ రోజులలో పాత నిబంధనను సమగ్రంగా అవగాహన చేసుకోవాలంటే, మనము సంస్కృతి సంబంధమైన పరిణామములను గూర్చి ఆలోచించవలెను. మన జీవితములను పాత నిబంధన లేఖనముల మూలగ్రంథ పాఠములతో సంబంధంగలవిగా చేసుకోవాలని ఆశిస్తున్నట్లయితే, పాత నిబంధనలో ప్రాతినిధ్యం వచించిన మరియు నేటి ప్రపంచంలో నెలకొనియున్న సంస్కృతుల మధ్య గల వైవిధ్యములను మనము తప్పనిసరిగా పరిగణలోనికి తీసుకొనవలెను.

సంస్కృతి సంబంధమైన పరిణామాలను అంగీకరించడానికి, ఒక ప్రక్క మనకును పాత నిబంధనకును మధ్య గల సంస్కృతి సంబంధమైన సామ్యములను గమనించాలని మనము ఆతురపడాలి. అబ్రాహాము యొక్క అనుభవానికి అత్యంత సమీపంగా నుండి సంస్కృతి సంబంధమైన ఏ యే నమూనాలను మనము ఎదుర్కొంటున్నాము? మన సంస్కృతి ఏ విధంగా దావీదు సంస్కృతివంటిదై యున్నది? మరొక ప్రక్క ప్రస్తుతమున్న సంస్కృతి సంబంధమైన వ్యత్యాసములను గమనించాలని ఆతురపడాలి. మానవ సంస్కృతి ప్రాచీన సామాజిక సంస్కృతి నుండి ఎంత గణనీయంగా మారింది? ఏ యే వాడుకలు మరియు అభ్యాసములు భిన్నమైనవై యున్నవి? మనము ఈ ప్రశ్నలకు సమాధానమిస్తూ, పాత నిబంధనను నేటి ఆధునిక జీవితానికి అన్వయించునప్పుడు, పాత నిబంధన సందేశానికి సముచితమైన సాంస్కృతిక సర్దుబాట్లు చేయాల్సి ఉన్నది.

## వ్యక్తిగతమైన

మూడవదిగా, ఈ రోజులలో పాత నిబంధనను అన్వయించడానికి, మనము వ్యక్తిగతమైన సర్దుబాట్లు చేయాల్సి ఉన్నది. మనము పాత నిబంధన కాలమునాటి ప్రజలను మరియు నేటి ప్రజలను పరిగణలోనికి తీసుకొనవలెను. పాత నిబంధన ప్రజలకును నేటి మన సమకాలీనములో జీవిస్తున్న ప్రజలకును మధ్య చెప్పుకోదగినన్ని సామ్యములున్నవి. కాని ప్రాచీన ప్రజలకును ఆధునిక ప్రజలకును

మధ్య అనేక అసమానమైన సామ్యములున్నవనే విషయాన్ని కూడా మనము గుర్తించాలి. పాత నిబంధనలోని ప్రాచీన మూల గ్రంథ పాఠములను సరిగా వర్తింపజేసుకోవాలని మనము ఆశిస్తున్నట్లయితే, వ్యక్తిగతమైన వైవిధ్యాలను కూడా మనము పరిగణించాల్సి ఉంటుంది.

ఉదాహరణకు, మనమందరము ఈ క్రింద ఇయ్యబడినటువంటి ప్రశ్నలు వేసుకోవాలి: పాత నిబంధనలో ఉన్న ప్రజలతో పోలిస్తే, మన వ్యక్తిగత జీవితాలు ఎలా ఉన్నాయి? సమాజంలో మనం వహించవలసిన పాత్రలేమైయున్నవి? ఆత్మసంబంధమైన మన పరిస్థితి ఏమిటి? పాత నిబంధనలోని ఎవరైనా ఒక వ్యక్తితో పోలిస్తే, మనము ప్రభువును ఎలా సేవిస్తున్నాము? మనము పాత నిబంధనలో చూచేవాటితో పోలిస్తే మన ఆలోచనలు, చర్యలు మరియు అనుభూతులు ఎలా ఉంటున్నాయి? ప్రాచీన పాత నిబంధన ప్రజలకును నేటి ఆధునిక ప్రజలకును మధ్య గల వైవిధ్యాలను పరిగణలోనికి తీసుకొనడం ద్వారా, ఈనాడు మనము పాత నిబంధనను మన జీవితాలకు అన్వయించుకొనగల విధానాలను చక్కగా అర్థం చేసుకోగలము.

పాత నిబంధనలోని నిర్దిష్టమైన ప్రధానాంశముల విషయంలో యుగాల సంబంధమైన, సంస్కృతి సంబంధమైన మరియు వ్యక్తిగతమైన పరిణామాలు తలెత్తాయి, మరియు మనము ఈ పాఠములలో ముందుకు వెళ్లునప్పుడు, ఈ పరిణామాలను పరిగణలోనికి తీసుకొనుట ద్వారా, పాత నిబంధన కాలము నుండి మన కాలములోనికి వెళ్లడానికి మనము సంసిద్ధులమై యుండాలనే విషయాన్ని మనము పలుమార్లు చూస్తాము. ఈ విషయాల పట్ల మనము ప్రత్యేక శ్రద్ధ వహించనట్లయితే, దేవుడు కోరుతున్నట్టు మనము పాత నిబంధనతో వ్యవహరించలేము.

## ముగింపు

క్రైస్తవులు పాత నిబంధనను అధ్యయనము చేయుట ఎందుకు ముఖ్యమైయున్నదో ఈ పాఠంలో మనము చూశాము. మనకును మరియు ఈ ప్రాచీన గ్రంథానికిని మధ్య గల దూరమును మనము అంగీకరిస్తూ, పాత నిబంధన మనకు పొందికగలదై యున్నదని క్రొత్త నిబంధన బహు బలముగా ధృవీకరించుచున్నదనే విషయాన్ని కూడా మనము తెలుసుకొన్నాము. మన క్రైస్తవ జీవితమునకు మార్గనిర్దేశనమిచ్చే అధికారము పాత నిబంధనకు ఇంకా ఉన్నది. చివరగా, పాత నిబంధనను ఈనాడు మనము అన్వయించుకొనగల పద్ధతులను మనము తెలుసుకొన్నాము. కాలము గడచిన కొలది పాత నిబంధనలోని ప్రధానాంశములు అభివృద్ధి చెందిన విధానములు మరియు నేటి ఆధునిక లోకంలో అవి ఉపయోగించుకొనబడు మార్గముల విషయంలో ఉత్తరదాయిత్వం వహించుటకు మనము ఎల్లప్పుడు సంసిద్ధులమైయుండాలి.

ఈ పాఠంలో మనము ప్రాథమికమైనవే కాని అత్యంత ప్రాముఖ్యమైన విషయాలను కొన్నింటిని చూశాము. రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన ప్రామాణికమును గూర్చిన అధ్యయనంలో మనము ముందుకు వెళ్లుచుండగా, పై ఆలోచనలను మనము ఎల్లప్పుడు మనస్సులో ఉంచుకోవాలి. అలా చేసినప్పుడు, దేవుడు తన ప్రజలకు ప్రతి యుగములోను సమకూర్చిన ఆత్మ సంబంధమైన

బలమునకు పాత నిబంధన ఆశ్చర్యజనకంగా సంపన్నమైన వనరైయున్నదనే విషయం మనకు విశదంగా అర్థమవుతుందని మనము తెలుసుకొంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.